18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
మంగళవారం 1 అక్టోబరు 2024 పేజీలు 8







# లడ్డూ కల్తీ దోషులను కఠినంగా శిక్షించాలి

ప్రతి ఒక్కరూ హిందూ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలి

పవన్‌కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్షకు మద్దతుగా సంఘీభావ పూజలు

సమతానగర్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే దామచర్ల, రియాజ్, కంది రవిశంకర్ పూజలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తిరుమల లడ్డు కల్తీ దోషులను కఠినంగా శిక్షించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని సూచించారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా ఒంగోలు నగరంలోని 38వ డివిజన్‌లో వీర మహిళల ఆధ్వర్యంలో సమతనగర్ వెంకటేశ్వర స్వామి గుడిలో పూజలు చేపట్టారు. ముఖ్య అతిథులుగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్




రియాజ్, రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్ హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల మీడియాతో మాట్లాడుతూ వైసిపి పాలనలో తిరుమల ప్రతిష్ట, విపత్రతను దిగజార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ హిందు సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని కోరారు. కంది రవిశంకర్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు అందరూ మద్దతు పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మిగతా 3లో

# 2 నుంచి గ్రామ సభలు నిర్వహించాలి

**ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను గుర్తించాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం**






ఒంగోలు, మేజర్‌న్యూస్ : 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ పథకం కింద చేపట్టే పనులను గుర్తించడానికి అక్టోబరు 2న గ్రామ సభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమ వారం జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి కలెక్టరేట్ నుంచి మండల స్థాయి అధికారులతో పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూడికతీత పనులకు ప్రాధాన్యం తగ్గించి దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగేలా ప్రజల అభిప్రాయాలను, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని వాస్తవ ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. పనులు గుర్తింపుతో పాటు లేబర్ బడ్జెట్ రూపకల్పనపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన కేసులపై ఆయా కోర్టులలో సత్వరమే పిటిషన్లు వేయాలని కలెక్టర్ చెప్పారు. కంటెంప్ట్ కేసులు త్వరగా పరిష్కారమయ్యేలా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ పత్రికలలో వచ్చిన వార్తలను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతోపాటు రిజాయిం డర్లు కూడా ఆయా పత్రికలకు పంపించాలని ఆదేశించారు. 'మీకోసం' అర్జీల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. నిర్దిష్ట గడువులోపు పరిష్కరించి అర్జీదారులకు సరైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని, అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని చెప్పారు. మండల స్థాయిలో అర్జీలను పరిష్కరించకుండా కలెక్టరేట్లో ఫైలు పెండింగ్ ఉందంటూ తప్పుడు ఎండార్స్‌మెంట్లు అర్జీదారులకు ఇస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు అవసరమైన సూచనలు, సలహాలు ప్రజలు ఇచ్చేలా అవగాహన కల్పించి సంబంధిత సర్వేలో వారంతా పాల్గొనేలా చూడాలని ఎం.పి.డి.ఓలకు కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా మిగతా 3లో





దామచర్ల ఆంజనేయులుకు మనవడిగా

# పుట్టడమే నాకు పెద్ద పదవి


**యోగ మిత్ర మండలి సన్మాన సభలో మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య**

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వంలో ఏ పదవి ఉన్నా లేకపోయినా దామచర్ల ఆంజనేయులు మనవడు అనేది నాకు పెద్ద పదవి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పేర్కొన్నారు. మండలంలోని వల్లూరు సమీపంలో ఢిల్లీ హైవే హెూటల్ లో యోగ మిత్ర మండలి ఆధ్వర్యంలో సోమవారం దామచర్ల సత్యకు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా యోగ మిత్ర మండలి నాయకులు మాట్లాడుతూ దామచర్ల కుటుంబం రాజకీయాలలో విశిష్ట కలిగి పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కొండేపి ఎస్సీ నియోజకవర్గంలో మూడుసార్లు మంత్రి డాక్టర్ స్వామి విజయానికి దామచర్ల సత్య ఎనలేని కృషి చేశారని తెలిపారు. అలాగే ఉత్తరాంధ్రలో పార్టీ విజయానికి కృషి చేసి ముఖ్యమంత్రి చంద్రబాబుతో శభాష్ అనిపించుకున్నారని, లోకేష్‌తో సన్నిహిత సంబంధం కలిగి ఉండి రాష్ట్ర మారిటైమ్ చైర్మన్‌గా పదవి చేపట్టడం అభినందనీయం అన్నారు. అనంతరం దామచర్ల సత్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి దివంగత దామచర్ల ఆంజనేయులు మనవడుగా పుట్టడం పూర్వజన్మ సుకృతమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ ప్రాంతానికి వెళ్లిన దామచర్ల మనవడిని అని చెప్పగానే ఆ నాయకులు తమ తాత గురించి, ఆయన ఉన్నత ఆశయాలు గురించి తనకు వివరిస్తూ మిగతా 3లో



## సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళం ఇచ్చిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.1లక్ష 116 రూపాయలు చెక్కును బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో అసో సియేషన్ అధ్యక్షుడు కోళ్ళపూడి శివరామ ప్రసాద్, సెక్రెటరి పి.వి. రంగారావు, నల్లమల్లి శ్రీనివాసరావు, జి.వి.వి ఆంజ నేయులు, టి.గురు బ్రంహ్మం, డి.వి. సుబ్రహ్మణ్యం, రమేష్, టి. సత్యం, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సహాయకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: స్త్రీశిశు సంక్షేమశాఖ బాపట్ల జిల్లా వారి ఆదేశాల మేర,ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అమృతలూరు పరిధిలో అంగన్వాడీ కేంద్రాలలో సహాయకులు (ఆయా) పోస్టుల భర్తీకి ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవచ్చునని అమృతలూరు ప్రాజెక్ట్ అధికారి జి విజయలక్ష్మి సోమవారం తెలిపారు.ఈ సంద ర్భంగా భట్టిప్రోలులో విలేకరులతో ఆమె మాట్లాడుతూ వేమూరు మండలం వేమూరు(5)ఓసి ఆయా పోస్టు ఖాళీ గా ఉన్నదని, పెరవలిపాలెం(3)యస్‌సి ఆయా పోస్టు, కొల్లూరు మండలం జువ్వలపాలెం(2)లో యస్‌సి ఆ యాపోస్టు, భట్టిప్రోలు మండలంలో భట్టిప్రోలు(5)బిసి బి ఒక పోస్టు, పల్లెకోనలో (2) బి సి ఏ ఒక పోస్టు,కోళ్ల పాలెం (2) లో ఎస్ సి ఒక పోస్టు ఖాళీగా ఉన్నాయని ఈ పోస్టులకు దరఖాస్తు చేయదలచిన వారు అక్టోబర్ 10వ తేదీలో పు అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో పని వేళలలో దరఖాస్తులు అందించాలని ఆమె తెలిపారు.

## వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలి: డీఎస్పీ రామాంజనేయులు



బాపట్ల, మేజర్‌న్యూస్: వాహనదారులు వారి గమ్యం చేరాలంటే ఖచ్చితంగా హెల్మెట్ ధరించాల్సిన పరిస్థితి ప్రస్తుత రహదారి ప్రయాణ నియమాలలో ప్రధానం ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, అలాగే హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని బాపట్ల డిఎస్పి రామాంజనేయులు అన్నారు.బాపట్ల పట్టణంలో టౌన్ పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన పత్రిక సమావేశంలో డి.ఎస్.పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరు ప్రాణాలు కోల్పోకూడదని, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు పట్టణంలో అవగాహన సదస్సు నిర్వహిస్తామని డిఎస్పి తెలిపారు.ఈ సమావేశంలో పట్టణ సీఐ ఆర్ అహ్మద్ జానీ, రూరల్ సీఐ గంగాధర్, రూరల్ సర్కిల్ సీఐ హరికృష్ణ పాల్గొన్నారు.

## స్ప్రింగ్ ఆఫ్ లైఫ్ సొసైటీ కార్యాలయం ప్రారంభం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం బేతని కాల నీలోని స్ప్రింగ్ ఆఫ్ లైఫ్ సొసైటీ ఆఫీస్‌ని యూత్ సహకారంతో ప్రారంభించిన యూత్ పెద్దలు లెప్రసీ అసో సియేషన్ పెద్దలు ఎం. నటరాజు, జి. సుందర్ రావు, వి. గాబ్రీలు, ఆర్. సీతారామయ్య,టీ. చెంచురామయ్య వరి తో కలసి యూత్ పెద్దలు ప్రెసిడెంట్ ఆర్. వెస్లీ సెక్రటరీ, ఎన్ రాజ్ కుమార్ వైస్ ప్రెసిడెంట్, ఎం. రవి, డి.ప్రసాద్, ట్రెజరర్ జి.జీవన్ కుమార్, టి.సుధీర్, టి. ఆనంద్, అడ్వై జర్ బి. కమాన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించ పడినది. అసో సి యేషన్ ముఖ్య ఉద్దేశం ఏంటంటే ఐక్యతధ్యాయంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటం అని తెలిపారు.

# మృతుల కుటుంబాలను మోపిదేవి పరామర్శ



రేపల్లే, మేజర్‌న్యూస్: పెనుమూడి పులిగడ్డ వారధిపై ఆది వారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులను మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు పరామర్శించారు. ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా ఎనిమిది మంది గాయపడ్డారు. అయితే తీవ్రంగా గాయపడ్డ మరో మహిళ గుంటూరు ప్రభుత్వ వైద్య శాలలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మరణించడంతో మృతుల సంఖ్య ముగ్గురికి చేరింది. మండలంలోని పెద్ద అరవపల్లి కి చెందిన మాదాల గంగాధర్ కుటుంబం మచిలీపట్నం మంగినపూడి బీచ్ నుండి అశోక్ లేలాండ్ వాహనంలో వస్తుండగా చీరాల నుండి మచిలీ పట్నం వెళుతున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో ప్రమాదం సం భవించింది. మృతుల కుటుంబాలను క్షతగాత్రుల కుటుం బాలను పరామర్శించిన మాజీ ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసు కున్నారు. బాధితు కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులు నిమిత్తం రూ.25 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.

# రాష్ట్రంలో ఒకే అసోసియేషన్ అభినందనీయం: తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ఒకే అసోసియేషన్ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్న మాజీ సైనికులకు శుభాకాంక్షలు తెలిపారు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివ రావు.విశాఖపట్టణంలో హెూటల్ ద్వారకా ఇన్ లో ఆంధ్రప్రదేశ్ మాజీ సైనిక నావల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి మాజీ సైనిక సంక్షేమ సంఘాల ప్రతినిధుల సమావేశంలో పాల్గొని రాష్ట్ర స్థాయి లో ఏర్పడబోయే మాజీ సైనికుల అసోసియేషన్ యొక్క విధివిధానాల గురించి తన సలహాలను సూచనలను రాష్ట్ర వ్యాప్త మాజీ సైనికుల ప్రతినిధులకు తెలియజేశారు తాండ్ర. నావల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రబ్బానీ పాషా, సెక్రటరీ ఎం ఆర్ కె రావు, కో ఆర్డినేటర్ సురెడ్డి శివ కుమార్, బాపట్ల జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు(రేపల్లె అసోసియేషన్ ప్రెసిడెంట్) మెహబూబ్ సుభాని, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు విచారపు సుబ్రహ్మణ్యం, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, రుక్మధర రావు, వివిధ జిల్లాల మాజీ సైనికుల నాయకులు

# మారథాన్ 5 కె రెడ్ రన్ విజేతలకు చెక్ ప్రధానం




బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు ఎయిడ్స్ పై యువతి, యువకులలో అవగాహన రాష్ట్ర స్థాయి రెడ్ రన్ (మారథాన్) 5కేఎం పోటీలను మంగళవారం (18.9.24)నాడు విజయవాడలోని బీఆర్టీఎస్ రోడ్‌లో నిర్వహించడం జరిగింది. మారథాన్ పోటీలలో రాష్టం లోని 26 జిల్లాల నుంచి ఔత్సాహికులు (యువతి, యువకులు) పోల్గొనడం జరిగింది.ఈ మారథాన్ పోటీలలో బాపట్ల జిల్లా చీరాలలోని వై.ఎ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ కి చెందిన వి.చెన్ననీలకు మహిళా విభాగం లో రాష్ట స్థాయిలో ద్వితీయ స్థానం, ఎన్.రమ్య జోయ్ కు తృతీయ స్థానం పొందిన వారిని అభినందిస్తూ ప్రోత్సాహ నగదు బహుమతితో పాటు సర్టిఫికేట్ ప్రధానం చేశారు. త్వరలో ఇద్దరూ జాతీయ కాంపిటీషన్స్ లో పాల్గొంటారని ఏపీ శాక్స్ అధికారులు చెప్పడం జరిగింది. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఎస్ .విజయమ్మ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జానిభాష, వైఎ చీరాల ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ నీలకుమారి, ఎంఎస్ ఆర్ అకాడమీ కోచ్ వేణు యాజమాన్యం అభినందించడం జరిగింది.

# హిందూ దేవాలయాలు హిందూ ధార్మిక సంస్థలకు అప్పగించాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: హిందూ దేవాలయాలను హిందూ ధార్మిక సంస్థలకు అప్పగించాలని, తిరుమల లడ్డు అపవిత్రం చేసిన దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు బాపట్ల జిల్లా విశ్వహిందూ పరిషత్ కార్యవర్గ సభ్యులు. బాపట్ల పట్టణం భావనారాయణ స్వామి గుడి నుండి చీలు రోడ్డు రామాలయం గుడి వరకు కేంద్ర విశ్వహిందూ పరిషత్ సంస్థ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా విశ్వహిందూ పరిషత్ సభ్యులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం ప్రకారం దేవాలయాలను హిందూ ధార్మిక సంస్థలకు అప్పగించాలని గవర్నర్‌కు రాష్ట్ర విశ్వ హిందూ పరిషత్ కార్య బృందం వినతిపత్రం అంది స్తున్న సందర్భంగా వారికి మద్దతుగా ర్యాలీని నిర్వహి స్తున్నా మని. దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని తప్ప దఫాలుగా ముం దుకు తీసుకు వెళ్తామని హిందూ దేవాలయాల వ్యవస్థ భ్రష్ట పట్టుకు పోయిందని పూర్తిగా ప్రభుత్వాలు ఆధీనంలోకి తీసుకొని ఆస్తులు దోచుకుంటున్నారన్నారు. భారత్ మాతాకీ జై, జైశ్రీ రామ్, జై భజరంగ్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాపట్ల జ్ఞాన సత్య ప్రతాప్, జిల్లా కార్యదర్శి చీమలదిన్నె శివన్నారాయణ, పట్టణ మహిళా కార్యదర్శి బండ్రెడ్డి రజిని, కోశాధికారి ముద్దుల వెంకటేశ్వర్లు, సహ కార్యదర్శి సూరిబాబు, జిల్లా కార్యవర్గ బృందం రేపల్లె, వేమూరు, బాపట్ల, చీరాల నుండి ర్యాలీలో పాల్గొన్నారు.

## వృద్ధుల దినోత్సవము కరపత్రిక ఆవిష్కరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఎన్జీవో హెూం నందు మంగళవారం ఉదయం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవము జరుగునని సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు కె. శ్రీహరిరావు సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో సోమవారం పాంప్లెట్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, మున్సిపల్ కమిషనర్ వి. నిర్మల్ కుమార్, కె.ఎస్.టి సాయి తదితరులు పాల్గొంటారని తెలియజేశారు.

## విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: కృష్ణానది వరద ప్రభావిత ప్రాంతాలలోని చింతమోటు,పెసర్లంక,పెదలంక ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు దాతలు స్టీల్ వాటర్ బాటిల్స్ అందించారు. విశ్రాంత చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్ కంటాక్స్-బివి గోపీనాథ్ ఐఆర్ఎస్ అందించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొడాలి లక్ష్మీకాంతరావు,మండల విద్యాశాఖ అధికారి ఎన్ దేవరాజ్,పెసర్లంక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె మహబూబ్ బాషా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు వి సురేష్ కుమార్,పి శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ హెల్పింగ్ హాండ్స్‌తో మీరు భాగ్యస్వాములుకండి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అక్షయ హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో ఏరియా వైద్యశాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మీరు పదిమందికి అన్నం పెట్టాలనుకుంటున్నారా. మీ పిల్లల పుట్టిన రోజు, పెళ్లి రోజు వేడుకలను పదిమందితో కలిసి పేదలకి అన్నం పెట్టి జరుపుకోవాలని అనుకుంటున్నారా అయితే మా అక్షయ హెల్పింగ్ హాండ్స్ ను సంప్రదించండి అని కోరారు. కామిశెట్టి సాయిబాబు అక్షయ హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజర్ 7416476880 ఈ నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

# ఆంజనేయ గుడి భూములను సర్వే చేయించి ట్రస్టుకు అప్పచెప్పండి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని దిండి పంచాయితీలో సముద్రపు ఒడ్డున ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధి కొరకు గతంలో కొనుగోలు చేసిన 89 ఎకరాలను సర్వే చేయించి ట్రస్టుకు అప్పగించాలని దిండి మాజీ సర్పంచ్ ఆంజనేయ దేవాలయ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మరియు భూ సంరక్షణ కమిటీ కన్వీనర్, వాన్ పిక్ ఉద్యమకారుడు యేమి నేని వెంకటరమణారావు సోమవారం మండల కేంద్రమైన నిజాంపట్నం తాసిల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమంలో తాసిల్దార్ షాకీర్ పాషాకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి సముద్ర తీరాన ఆంజనేయ గుడిని నిర్మించామని అప్పటి దాతలు సహాయ సహకారాలతో స్వామివారికి ఇచ్చిన విరాళాలు, మరియు భక్తులు వేసిన కానుకలను కూడా పెట్టి ఆలయ అభివృద్ధికి 89 ఎకరాలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అయితే ఆ భూమిలో త్వరలో శివాలయం చుట్టూ పక్కల 108 హనుమాన్ ప్రతిమలు ఆంజనేయ స్వామి మూల విరాట్ హనుమాన్ టెంపుల్ రామాలయానికి కార్యచరణ రూపొందుతున్నట్లు చెప్పారు. ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్ళటం జరిగింది అన్నారు. వారు సానుకూ లంగా స్పందించారని ఆయన చెప్పారు. ఈ విష యంపై తాసిల్దార్ ను కలిసి అర్జీ ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు. దీనిపై తాసిల్దార్ షాకీర్ పాషా స్పందించి ఇచ్చిన అర్జీని వెంటనే కలెక్టర్ కి పంపిస్తానని ఆయన హామీ ఇచ్చారు.



## దామచర్ల ఆంజనేయులుకు మనవడిగా పుట్టడమే నాకు పెద్ద పదవి

**మొదటి పేజీ తరువాయి** రాష్ట్రంలో ఒక బ్రాండ్ కలిగిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ పదవి తనకు ఇవ్వటం వలన రుణపడి ఉంటానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో 980 కిలోమీటర్ల సముద్ర తీరముందని తెలిపారు. చంద్రబాబు ఒక ముఖ్యమైన బాధ్యత అప్పగించారని తెలిపారు. సముద్ర తీర ప్రాంతాలలో గ్రీన్ ఎనర్జీ, హైడ్రో ఎలక్ట్రికల్ తదితర కొత్త విధానాల ద్వారా సముద్ర తీర ప్రాంతం అభివృద్ధిలోకి తీసుకొస్తామని తెలిపారు. రానున్న అయిదేళ్ల కాలంలో రామాయ పట్నం పోర్టు పూర్తి చేస్తామని తెలిపారు. మచిలీపట్నం, శ్రీకాకుళం పోర్టులతో పాటు మరి కొన్ని కొత్త పోర్టులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఫిషింగ్ హార్బర్లు తెస్తామని దీనివలన ఎక్కువమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. రాబోయే రోజులలో తమ ప్రభుత్వం కోస్తా తీర ప్రాంతాన్ని ప్రగతి పదవులు ముందుకు నడిపిస్తుందని తెలిపారు. కొండెపి నియోజకవర్గంలో నాలుగు సార్లు పోటీ చేసి మూడుసార్లు విజయం సాధించామని తెలిపారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి జిల్లా అభివృద్ధికి తగిన ప్రణాళిక సిద్ధం చేసుకుని జిల్లాను అభివృద్ధి చేస్తారని తెలిపారు. యోగ మిత్ర మండలి సభ్యులకు ఏ కష్టం వచ్చినా, సమస్య వచ్చినా అండగా ఉంటానని తెలిపారు. తనకు ఇంతటి ఘన సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా దామచర్ల సత్య కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యోగ మిత్ర మండలి సభ్యులు డాక్టర్ ప్రసాద్, సిద్దా సూర్యప్రకాష్, గోరంట్ల రవికుమార్, ఆంజనేయులు, చక్రపాణి, శేషాచారి, యోగ మిత్ర మండలి సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## లడ్డూ కల్తీ దోషులను కఠినంగా శిక్షించాలి

**మొదటి పేజీ తరువాయి** ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి వల్ల ప్రమీల, పట్టణ జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి, ఉష ఆకుపాటి, మాదాసు సాయి నాయుడు, పట్టణ జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి సుంకర కళ్యాణి, 3వ డివిజన్ అధ్యక్షురాలు షేక్ ముంతాజ్, 21వ డివిజన్ అధ్యక్షురాలు వాసుకి నాయుడు, సీనియర్ నాయకురాలు కోసూరి శిరీష,వీర మహిళలు నక్క ప్రమీల, వై.అనూష, జనసేన నాయకులు ఆలా నారాయణ, బొందిల మధు, సాంబయ్య నరహరి, కుంచాల సుబ్బారావు, లీలకృష్ణ, ఇతర నాయకులు, తెలుగుదేశం నాయకులు సింగరాజు రాంబాబు, బండారు మదన్, మేడికొండ మోహన్‌రావు, పగిడి రాములు, సిరిపురం వెంకట్రావు, తెలుగు మహిళలు పసుపులేటి సునీల్, రావుల పద్మజ, కుసుమ కుమారి, బోన దుర్గ, దుర్గా మల్లేశ్వరి పాల్గొన్నారు.

## 2 నుంచి గ్రామ సభలు నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి** సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ కనీసం 100 మందిని సర్వే చేసేలా పర్యవేక్షించాలని ఆమె దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డ్వామా పి.డి. జి.జోసఫ్ కుమార్, జడ్పీ సి.ఈ.ఓ. చిరంజీవి, కోర్టు కేసుల నోడల్ ఆఫీసర్ లోకేశ్వరరావు, సి.పి.ఓ. వెంకటేశ్వర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తొలగించిన వీధి వ్యాపారులకు ఉపాధి కల్పించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరం సుందరయ్య భవన్‌రోడ్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా తొలగించిన వీధి వ్యాపారులను ఫుట్‌పాత్‌లపై పెట్టుకోవడానికి అవకాశం కల్పించాలని కోరుతూ ఒంగోలు నగర స్ట్రీట్ వెండర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జీవి కొండారెడ్డి, యూనియన్ గౌరవాధ్యక్షులు జి రమేష్ మాట్లాడుతూ సుందరయ్య భవన్ రోడ్‌లో తొలగించిన వీధి వ్యాపారులకు ఉపాధి కల్పించాలని అవకాశం ఉన్నచోట ఫుట్పాతులపై కాయలు బండ్లు పెట్టుకోనివ్వాలని వాళ్ళకు విజ్ఞప్తి చేశారు చాలా రోజులు నుండి కాయలు అమ్ముకొని జీవిస్తున్నారు. ఉపాధి పోతే జీవనం పోతుంది కుటుంబాలు వీధిన పడతాయి. ట్రాఫిక్ పోలీసులు మున్సిపల్ అధికారులు ఆలోచించి ఫుట్ పాతులపై అవకాశం కల్పించాలని కోరారు. ధర్నా అనంతరం మున్సిపల్ కమిషనర్‌కి అర్జీ ఇచ్చారు. వారు పరిశీలించి సమస్యల పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు యస్.డి హుస్సేన్, నగర కార్యదర్శి టి. మహేష్, యూనియన్ అధ్యక్షులు డి. కోటయ్య, కార్యదర్శి ఎం. లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.





## సుబ్బారావు భౌతికకాయానికి దామచర్ల నివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్: కొత్తపట్నం గ్రామంలో టిడిపి నాయకులు, మాజీ జెడ్పీటీసీ మేడ సుబ్బారావు భౌతికకాయానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



## ఎస్పీ దామోదర్‌ను కలిసిన వరలక్ష్మి, బోను దుర్గ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్‌ని సోమవాం జిల్లా పోలీసు కార్యాలయంలో తెలుగునాడు అంగన్వాడి, డ్వాక్రా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దిశెట్టి వరలక్ష్మి, తెలుగుదేశంపార్టీ ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి బోను దుర్గ మర్యాదపూర్వంగా కలిశారు. మొక్కను అందజేశారు.

## గర్భిణీపై దాడి కేసులో నిందితులకు రెండేళ్లు జైలు

### సిబ్బందిని అభినందించిన ఎస్పీ ఏఆర్ దామోదర్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన దొంతిబోయిన లావణ్య అనే గర్భవతిపై పాత గొడవలు మనస్సులో పెట్టుకొని 23.12.2018న పులుగు విఠల్ రెడ్డి మద్యం మత్తులో ఫిర్యాది ఇంటిపై రాళ్లు విసిరాడు. సదరు విషయం అడిగినందుకు ఫిర్యాది, కుటుంబ సభ్యులపై పులుగు విఠల్ రెడ్డి, విజయసింహా రెడ్డి, వెంగళ రెడ్డి, నరసింహ రెడ్డి అలియాస్ భూసిరెడ్డి, ధనలక్ష్మి, చిలకమ్మ, గాంధీ అనే వారు దాడికి పాల్పడ్డారు. విషయంపై నాగులుప్పల పాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.శ్రవణ్ కుమార్ ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. పోలీస్ సిబ్బంది సాక్షులను కోర్టులో సమయానుసారం హాజరు పరుస్తూ ఎస్పీ మార్గదర్శకత్వంలో సమర్థవంతంగా విచారణ నడిపించారు. సరైన సాక్ష్యాధారాలతో నింది తులపై నేరనిరూపణ చేసినందున 30.09. 2024న గౌరవ ఒంగోలు స్పెషల్ జెఎఫ్‌సిఎం కోర్టు జడ్జి కోమల వల్లీ నిందితులకు రెండేళ్ల జైలు, 10 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. సదరు కేసులో సరైన సాక్ష్యాధారాలు కోర్టులో ప్రవేశపెట్టి సమర్థవంతంగా ట్రయల్ మానిటరింగ్ చేసి నిందితులకు శిక్షించబడటంలో క్రియాశీలక పాత్ర పోషించిన ప్రస్తుతం కొండేపి సిఐ జి. సోమశేఖర్, కోర్టు లైజన్ ఏఎస్సై పి.శ్రీనివాసరావు, నాగులుప్పలపాడు కోర్టు కానిస్టేబుల్ డి.పోతురాజులను ఎస్పీ అభినందించారు.


## నీట్ కోచింగ్‌కు విద్యార్థిని దీపికకు రూ.70 వేలు సహాయం



ఒంగోలు, మేజర్‌న్యూస్: సోమవారం సూర్యశ్రీ దివ్యాంగుల ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మండవ మురళీకృష్ణ ద్వారా శిఖా దీపికకి నీట్ కోచింగ్ నిమిత్తం హెచ్20 సంస్థ సూచన మేరకు ప్రవాసా భారతీయులు బండారి సతీష్, మద్దినేని శిల్ప సమకూర్చిన రూ.70 వేలు తన కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ దీపిక తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. పిల్లలను చదివించుకులేని పరిస్థితులలో సూర్యశ్రీ ట్రస్ట్ కార్యదర్శి షేక్ సర్దార్ భాషని సంప్రదించగా ప్రవాస భారతీయులు సహకారంతో అందించారు. దీపిక బాగా చదువుకుని ఇంకా ఉన్నంత చదువులు చదువుకోవాలని సూర్యశ్రీ ట్రస్ట్ అండగా ఉంటుందని చెప్పారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ సలహాదారు మండవ సుబ్బారావు, జనసేవ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# పేస్ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇండస్ట్రీ సందర్శన

టంగుటూరు, మేజర్‌న్యూస్ : నగరంలోని పేస్ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఒంగోలులోని స్వాతి శ్రీ ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఇండస్ట్రీ నీ సందర్శించారు అందులో పి వి సి రిజిడ్ పైపులు తయారీ విధానాన్ని ఇండస్ట్రీ ప్రొడక్షన్ అండ్ క్వాలిటీ ఇన్చార్జి శ్రీ అశోక్ విద్యార్థులకు తెలియజేశారు. పైప్ తయారీ విధానంలో దానికి కావలసిన రా మెటీరియల్ అవసరమైన కెమికల్ ఏ మోతదులో ఉపయోగించాలో తెలియజేశారు. మెకానికల్ విభాగంలో చదువుతున్న ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు పజరైయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ ఎం. శ్రీధర్ గారు మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులకు తరగతి గదిలో చదువుతో వారు విజ్ఞానాన్ని సాధించడం, ఇండస్ట్రీ సందర్శన ద్వారా వారు పరిజ్ఞానాన్ని పెంపొందించగలరు అని వివరించారు. ఈ కార్య క్రమంలో పేస్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జి. కోటిరెడ్డి, పేస్ కళాశాల ప్రిన్సిపాల్ జివి కె. మూర్తి, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ వీరాంజనేయులు, డీన్ ఆఫ్ ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ కె. రూప అక్కేక్, కోర్డినేటర్ ఎన్. సతీష్ పాల్గొన్నారు.




## ఒంగోలు నగరపాలక సంస్థ, ఒంగోలు

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్ నెం.
116/2024-25 నుండి 120/2024-25 వరకు, తేది : 30-09-2024

| | | టెండర్ నోటీస్ నెం. 116/2024-25 | టెండర్ నోటీస్ నెం. 117/2024-25 నుండి 120/2024-25 వరకు |
|---|---|---|---|
| 1. | మొత్తం పనుల సంఖ్య | 1 | 4 |
| 2. | మొత్తం పనుల అంచనా విలువ | రూ. 6.40 లక్షలు | రూ. 39.58 లక్షలు |
| 3. | 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు ప్రారంభ తేది. | 01-10-2024 సాయంత్రం 4 గం॥నుండి | 02-10-2024 సాయంత్రం 4 గం॥ నుండి |
| 4. | 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు చివరి తేది | 05-10-2024 సాయంత్రం 4.00 గం.ల వరకు | 19-6-2024సాయంత్రం 4.00 గం॥ల వరకు |
| 5. | 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో ప్లేసులో ఆన్‌లైన్ ద్వారా బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయము | 05-10-2024 సాయంత్రం 4.15 గం.ల వరకు | 09-10-2024 సాయంత్రం 4.15 గం॥ల వరకు |
| 6. | ప్రైస్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము | 05-10-2024 సాయంత్రం 4.30 గం.ల వరకు | 09-10-2024 సాయంత్రం 4.30 గం॥లకు |

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా
www.apeprocurement.gov.in
వివరములకు : 98499 06599

సం// కమీషనర్
ఒంగోలు నగరపాలక సంస్థ

# ప్రజల సమస్యల పరిష్కారానికి వేదిక ప్రజా దర్బార్



రేపల్లే, మేజర్‌న్యూస్: ప్రజలకు మెరుగైన పాలన, పౌర సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యపసాద్ తెలిపారు. సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుండి వస్తున్న వివిధ అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించగా, మరికొన్నిటిని పరిశీలించి, విచారణకు ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం ప్రజలకు మంచి సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని వివరించారు. ప్రజలకు మేలు చేయడానికి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

# నాగుల చెరువు ఆధునీకరణకు చర్యలు





కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో నీటి ఎద్దడిని నివారించేందుకు నాగుల చెరువును ఆధునీకరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో కలిసి నాగుల చెరువును ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ మరో బుడమనేరు కాకూడదనే ఉద్దేశంతో పనులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. గత 10 ఏళ్లుగా పట్టించు కోకపోవడంతో చెరువులో చెట్లు పెరిగిన దృష్ట్యా చెట్లు తొలగింపునకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. సుమారు 74 ఎకరాలు చెరువు ఉండగా ఆక్రమణకు గురైతే వాటి ని సర్వే చేయించి ఆక్రమణ చేసి ఉన్నట్లు అయితే వారి కీ నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ రామకృష్ణారెడ్డి, తహసీల్దార్ అశోక్ రెడ్డి, టీడీపి పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, టీడీపి నాయకులు వై.శ్రీనివాసులురెడ్డి, బాలు ఓబులరెడ్డి, షరీఫ్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే నారాయణరెడ్డిని కలిసిన ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి

మార్కాపురం, మేజర్‌న్యూస్: సాధారణ బదిలీల భాగంగా నూతనంగా మార్కాపురం ఎక్సైజ్ సీఐగా బాధ్యతలు చేపట్టిన ముక్కు వెంకట్ రెడ్డి సోమవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.




# మాగులూరి శ్రీకాంత్‌కి మదర్ థెరిసా సేవారత్న అవార్డు



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని చినగానిపల్లె గ్రామానికి చెందిన చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ గిద్దలూరు నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా పేదవారికి పేద విద్యార్థులకు చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తించిన గుంటూరులో అమ్మవాడి చారిటబుల్ ట్రస్ట్ 6వ వార్షికోత్సవం సందర్భంగా చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్‌కు మదర్ థెరిస్సా సేవారత్న అవార్డును అమ్మవాడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అల్లడి శ్రీనివాసరావు ముఖ్య అతిథిలు ప్రముఖులు అందజేశారు. ఈ సందర్భంగా చిన్ని సేవాసంస్థ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహాయం చేసిన దాతలకు మాగులూరి శ్రీకాంత్ అభిమానులకు, మదర్ థెరీసా సేవారత్న అవార్డు అందజేసిన అమ్మవాడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అల్లడి శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమ్మవాడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అల్లడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ ని స్థాపించి చిన్న వయస్సులోనే మాగులూరి శ్రీకాంత్ దాతల సహకారంతో పేదవారికి పేద విద్యార్థులకు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల అద్యక్షులు పాల్గొన్నారు.

# భైరవకోన ఇఓగా వంశీకృష్ణారెడ్డి బాధ్యతలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన కార్యనిర్వాహణాధికారిగా డి.వంశీకృష్ణారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం ప్రస్తుత ఇఓ నర్రానారాయణరెడ్డి నుండి నూతన ఇఓ వంశీకృష్ణారెడ్డి భాధ్యతలు చేపట్టారు. అనంతరం విజయదశమి సందర్భంగా భైరవకోనలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాల గురించి అర్చకులు దేవస్థానం సిబ్బందితో చర్చించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఇప్పటివరకు ఇఓగా పనిచేసిన నర్రానారాయణరెడ్డి ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ సిద్దుర మణారెడ్డి సిద్దు వెంకటరెడ్డి బ్రదర్స్ అధ్వర్యంలో భైరవకోన అభివృద్ధికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచేవిధంగా చేపట్టిన అభివృద్ధి పనుల గురించి పలువురు భక్తులు పర్యాటకులు అభినందిస్తూ చర్చించుకోవడం గమనార్హం.

## ఎస్సీ, ఎస్టీల గ్రామాలకు స్మశాన భూములు

# తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ మురళి



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు మా సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా కలెక్టర్‌ను అభ్యర్థించారు. 145 అర్జీలు నమోదయ్యాయి. తన పరిధిలోని వాటికి జిల్లా కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపారు. మిగిలిన వాటిలో కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్మశాన భూములు కావాలంటూ ప్రజల నుంచి వస్తున్న అభ్యర్థనలపై జిల్లా కలెక్టర్ స్పందించారు. స్మశాన భూములు లేని ఎస్సీ, ఎస్టీలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. ప్రభుత్వ పోరంబోకు భూములను గుర్తించాలని, అలాంటి భూములు లేని పక్షంలో వాగు పోరంబోకు భూములను అధికారులు చూపాలన్నారు. వాగు పోరంబోకు భూములను అధికారికంగా ఇవ్వడం కుదరని నేపథ్యంలో పరివాహక ప్రాంతం వద్ద భూమిని కేటాయించిన తదుపరి అడంగులలో నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా ఎస్టీలకు రేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. ఆధార్ కార్డు లేకుంటే వారికి జనన ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి వెను వెంటనే ఆధార్ కార్డులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలన్నారు. గడువు దాటిన అర్జీలు జిల్లాలో ఉండరాదని హెచ్చరించారు. నాణ్యతతో పరిష్కరించక పోవడంతోనే 41అర్జీలు పునరావృతం అయ్యాయన్నారు. నిర్లిప్తత వీడాలని ఆయన సూచించారు. అక్టోబర్ ఒకటో తేదీన మంగళవారం ఉదయం పింఛన్ నగదు పంపిణీ ప్రారంభించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఐదున్నర గంటలకే సచివాలయాల సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు క్షేత్ర పరిశీలన చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

# దామచర్ల సత్యకు ఘన సత్కారం




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మారీ టైం బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య సోమవారం జరుగుమల్లి మండలం కామేపల్లి గ్రామంలో పోలేరమ్మ దేవస్థానం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ ఈవో వై బైరాగి చౌదరి ఆధ్వర్యంలో చేపట్టారు తొలుత దామచర్ల సత్య రాకతో మేళ తాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారికి చుట్టూ ప్రదర్శన నిర్వహించి అమ్మవారి దర్శనం తరువాత తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కామేపల్లి గ్రామ నివాసులు పి.పెదబాబు మాజీ సర్పంచ్ ఏలూరు రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దామచర్ల సత్యకు మారి టైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం ఎంతో ఆనందకరంగా ఉందన్నారు మరో ఇటువంటి ఎన్నో ఉన్నతమైన పదవులు పొందాలంటూ ఆకర్షించారు. అందరి సహకారంతోనే పార్టీ ముందడుగులో ఉంటుందని పార్టీ కోసం అందరూ కష్టపడి పని చేద్దాం కొండేపి నియోజకవర్గానికి అభివృద్ధి బాటలో నడిపిద్దాం అంటూ దామచర్ల సత్య ఈ సందర్భంగా తెలిపారు. వీరి వెంట మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 'సూర్య' కథనానికి స్పందన



పామూరు, మేజర్‌న్యూస్: బత్తాయి సాగులో రైతులు మెలకువలు పాటించాలని ఉద్యాన శాఖ అధికారి కుసుమ తెలిపారు. "మా కష్టం తీర్చే వారేరి" 'తెగుళ్లతో ఇబ్బందులు పడుతున్న బత్తాయి రైతులు' అనే శీర్షికన సోమవారం సూర్య దినపత్రికలో ప్రచురితమైంది. స్పందించిన హెచ్ఓ బోర్ల కింద సాగు చేస్తున్న బత్తాయి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బత్తాయి చెట్లకు కొత్త ఇగురు రాబోతుందని లేత ఆకులు, పూతపై క్రిమిసంహార కీటకాలు ఆశించి రసాన్ని పీల్చడం జరుగుతుందన్నారు. నివారణకు ఇమిడా క్లోప్రిడ్ ద్రావణాన్ని పిచ్చికారి చేయాలన్నారు.

## జిల్లా స్థాయిలో 34 మంది విద్యార్థులు ఎంపిక



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల స్థాయిలో జరిగిన ఎస్.జి. ఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్లో భాగంగా పెద్ద పట్టపుపాలెం నుండి అండర్ 14, 17 విభాగాల్లో షార్ట్ పుట్, జావిలిన్ త్రో, డిస్కస్ త్రో రన్నింగ్, జంపింగ్, వాలీబాల్ కబాడీ, 4100 రిలే విభాగాల్లో మొత్తము 43మంది విద్యార్థులు నియోజక వర్గ స్థాయికి ఎంపికైయ్యారు. 34 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనందుకు ప్రధానోపాధ్యాయులు సలీమ్ బాషా, ఫిజికల్ డైరెక్టర్ దాసరి బాలయ్య, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## వకృత్వంలో ప్రథమ స్థానంలో జాహ్నవి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్‌లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2047 నాటికి ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, విద్యార్థులకు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో నిర్వహించిన వకృత్వం పోటీల్లో పెద్దపట్టపుపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఆవల జాహ్నవి జిల్లా స్థాయిలో సోమవారం ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ఈ విద్యార్థినికి సోషల్ ఉపాధ్యాయులు సుదర్శి భాస్కరరావు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు షేక్ సలీం బాషా, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తిరుమలలో కొలువైన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం ఉదయం దర్శించుకున్నారు. వారితో పాటు ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్, కుమారుడు దివ్యేష్ రెడ్డి, డా.చిట్యాల వెంకటేశ్వర రెడ్డి, పాముల విజయ భాస్కర్, మధుసూదన్ రెడ్డి, అంబవరం శ్రీనివాస రెడ్డి, నంది శ్రీను, భూమిరెడ్డి రామచంద్రా రెడ్డి, బిజ్జాల భరత్, భవనం శ్రీధర్ రెడ్డి, చలిచీమల శ్రీనివాస చౌదరి, ఓబుల్ రెడ్డి, ఆవుల చంద్ర, నిమ్మకాయల శేఖర్, రామిరెడ్డి సురేష్ రెడ్డి, దూదేకుల దస్తగిరి బొర్రా రాఘవేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములు కండి

### - ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కంపెనీ కార్యక్రమంలో కూటమి నాయకులు భాగస్వాములు కావాలని కోరారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ సభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు.నేడు జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో నాయకులు అందరూ సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలి. మండల, టౌన్ పార్టీ అధ్య క్షులు, వార్డు అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్, ఇన్‌చా ర్జ్‌లు, అన్ని పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయాలని పిలుపునిచ్చారు.

## పింఛన్ల పంపిణీలో నేతలు పాల్గొనాలి

### - పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపు



పామూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు రూ.4వేలు పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నేడు అధికారులతో కలిసి టిడిపి కూటమి నాయకులు కార్య కర్తలు పాల్గొనాలని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపు ఇచ్చారు. ఉదయం 6 గంటల నుండి పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికా రులు ఇంటింటికి వెళ్లి నగదును లబ్ధిదారులకు అందిం చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి కార్య కర్త అధికారులతో కలిసి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.

## భైరవకోనలో ముత్యాల భారతినారాయణరెడ్డి పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో సోమవారం అయ్యలూరివారిపల్లె సర్పంచ్ ముత్యాల భారతినారాయణరెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీకాలభైరవేశ్వరస్వామి శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు శ్రీనగరేశ్వరస్వామిలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి నర్రానారాయణరెడ్డి సూచనలతో దేవస్థానం అర్చకులు సర్పంచ్ భారతినారాయణరెడ్డి దంపతులను దేవస్థానం పట్టువస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పూజ కార్యక్రమంలో సర్పంచ్ భారతి నారాయణరెడ్డి, నాయకులు, పలువురు భక్తులు, పర్యాటకులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# దామచర్ల ఆంజనేయులు మనవడు అనేదే నాకు పెద్ద పదవి





టంగుటూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వంలో ఏ పదవి ఉన్నా లేకపోయినా దామ చర్ల ఆంజనేయులు మనవడు అనేది నాకు పెద్ద పదవిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పేర్కొన్నారు. మండలంలోని వల్లూరు సమీపంలో ఢిల్లీ హైవే హెూటల్ నందు యోగ మిత్ర మండలి ఆధ్వర్యంలో సోమవారం దామచర్ల సత్యకు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా యోగ మిత్ర మండలి నాయకులు మాట్లాడుతూ దామచర్ల కుటుంబం రాజకీయాలలో విశిష్ట కలిగి పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కొండేపి ఎస్సీ నియోజకవర్గంలో మూడుసార్లు మంత్రి డాక్టర్ స్వామి విజయానికి దామచర్ల సత్య అనలేని కృషి చేశారని తెలిపారు. అలాగే ఉత్తరాంధ్రలో పార్టీ విజయానికి కృషి చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు చేత శభాష్ అనిపించుకున్నారని, లోకేష్‌తో సన్నిత సంబరం కలిగి ఉండి ఆంధ్ర రాష్ట్ర మారిటైమ్ చైర్మన్ అభినం దనీయం అన్నారు. అనంతరం దామచర్ల సత్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి దివంగత దామచర్ల ఆంజనేయులు మనవ డుగా పుట్టటం పూర్వజన్మ సుకృతమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ ప్రాంతానికి వెళ్లిన దామచర్ల మనవడిని అని చెప్పగానే ఆ నాయకులు తమ తాత గురించి, ఆయన ఉన్నత ఆశయాలు గురించి తనకు వివరిస్తూ రాష్ట్రంలో ఆంజనేయులు ఒక బ్రాండెడ్ కలిగిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తనపై నమ్మకం ఉంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ పదవి తనకు ఇవ్వటం వలన చంద్రబాబుకు రుణపడి ఉంటానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో 980 కిలో మీటర్ల సముద్ర తీరమన్నదని తెలిపారు. చంద్రబాబు ఒక ముఖ్యమైన బాధ్యత అప్పగించే అప్పచెప్పారని తెలిపారు. సముద్ర తీర ప్రాంతాలలో గ్రీన్ ఎనర్జీ,హైడ్రో ఎలక్ట్రికల్ తదితర కొత్త విధానాల ద్వారా సముద్ర తీర ప్రాంతం అభివృద్ధిలోకి తీసుకొస్తామని తెలిపారు. రానున్న ఐదు సంవత్సరాలు కాలంలో రామయపట్నం పోర్టు పూర్తి చేస్తామని తెలిపారు. మచిలీపట్నం, శ్రీకాకుళం పోర్టులతో పాటు మరి కొన్ని కొత్త పోర్టులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఫిషింగ్ హార్బర్లు తెస్తామని దీనివలన ఎక్కువమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.రాబోయే రోజులలో తమ ప్రభుత్వం కోస్తా తీర ప్రాంతాన్ని ప్రగతి పదవులు ముందుకు నడిపిస్తుందని తెలిపారు. కొండేపి నియోజకవర్గంలో నాలుగు సార్లు పోటీ చేసి మూడుసార్లు విజయం సాధించామని తెలిపారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి జిల్లా అభివృద్ధికి తగిన ప్రణాళిక సిద్ధం చేసుకుని జిల్లాను అభివృద్ధి చేస్తారని తెలిపారు. యోగ మిత్ర మండలి సభ్యులు కు ఏ కష్టం వచ్చిన సమస్య వచ్చినా తానున్నానని మీకు ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు. తనకు ఇంతటి ఘన సన్మానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా దామచర్ల సత్య కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యోగ మిత్ర మండలి సభ్యులు డాక్టర్ ప్రసాద్, సిద్దా సూర్య ప్రకాష్, గోరంట్ల రవికుమార్, ఆంజనేయులు, చక్రపాణి, శేషాచారి, యోగ మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజల్లో షేక్ రియాజ్, కంది రవిశంకర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్షకు సంఘీభావంగా సోమవారం రాత్రి ఒంగోలు నగరం లోని 38వ డివిజన్‌లో వీర మహిళలు, తెలుగు మహిళలు ఆధ్వర్యంలో సమతనగర్ వెంకటేశ్వర స్వామి గుడిలో పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్‌లు హాజరై పూజలు చేశారు. హిందూ ధర్మాలను, సంస్కృతిని పాటించా లని సూచించారు. తెలుగు, వీర మహిళలు పాల్గొన్నారు.

## నూతన ఆర్డీఓను కలిసిన టీడీపీ అధ్యక్షుడు వెంగయ్య, నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి రెవెన్యూ డివిజన్ అధికారిగా జి.కేశ వర్ధనరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య అధ్వర్యంలో టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఆర్డీఓను సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఇప్పటివరకు ఆర్డీఓగా పనిచేసి బదిలీపై వెళ్తున్న పి.జాన్ఇర్విన్‌ను టిడిపి నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా సిఎస్ పురం మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆర్డీఓ కేశ వర్ధనరెడ్డిని వెంగయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలను కలిసినవారిలో బి.వెంగయ్య, బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రి, పలువురు నాయకులు ఉన్నారు.

## జనసేనలోకి 30 డివిజన్ మహిళలు, యువత



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 30వ డివిజన్‌లో మహిళలు, యువత జనసేన పార్టీలోకి వచ్చారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, రవి శంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్ సమక్షంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. డివిజన్‌లో జనసేన బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించారు. పార్టీలో చేరిన వారు మామిడిపాలెం మహిళలు, యువత, గుంటూరి అనిత, సంపూర్ణ, స్వప్న, రాజేశ్వరి, శైలజ, పాపా, గుంటూరి అజయ్ పాల్, నవీన్, మనోజ్, ఫ్రాన్సిస్, తదితరులు ఉన్నారు.

## సత్రానికి వెళ్లే దారిని ఆక్రమిస్తున్నారని ఫిర్యాదు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి దగ్గరలో ఉన్న ఆర్యవైశ్య సత్రానికి వెళ్లే దారిని ఆక్రమిస్తున్నారంటూ సోమవారం తాహసిల్దార్‌కు ఫిర్యాదు అందజేశారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమంలో వాసవి ఆర్యవైశ్య అన్నదాన సత్రం ప్రతినిధులు మాదాల రామ్మోహన్రావు, తదితరులు మల్లవరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్నటువంటి ఆర్యవైశ్య సత్రానికి వెళ్లే మార్గమును నూదునగుంట నరసింహారావు అనే వ్యక్తి ఆక్రమించుకొని అక్రమ కట్టడాలు కడుతున్నారని మండల తాహసిల్దార్ సుజన్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు పై స్పందించిన తహసీల్దార్ సాయంత్రం నాలుగు గంటలకు ఆ ప్రాంతానికి వెళ్లి ఆ స్థలం ఉన్న ప్రదేశం పరిశీలించి సదరు స్థలము ప్రభుత్వానికి చెందినటువంటి భూమి అని, ప్రజా ఉపయోగకరమైన భూమిని దాంట్లో ఎటువంటి అక్రమ కట్టడాలు నిర్మించరాదని అక్రమదారునికి చెప్పారు. అలా కాదు,కూడదని అక్రమ నిర్మాణం చేసినచో చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## నూకసాని బాలాజీకి అభినందనలు



పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ డైరెక్టర్ గా తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు నూకసాని బాలాజీ ఎంపిక పట్ల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం విజయవాడలోని టూరిజం కార్యాలయంలో నూకసాని బాలాజీని కోటపాటి జనార్ధన్ రావు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## నన్నూరి రమణమ్మకి ఘన నివాళి



కొండేపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన కొండేపిలో శనివారం టిడిపి నాయకులు నన్నూరి సుబ్బారామయ్య మాతృమూర్తి నన్నూరి రమణమ్మ మృతి చెందారు. సోమవారం స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు కార్పోరేషన్ చైర్మన్ దామచర్ల సత్య, నన్నూరి సుబ్బారామయ్యను కలిసి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా రమణయ్య బాధ్యతలు స్వీకరణ



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మద్దిపాడు తహసీల్దారు కార్యాలయంలో సోమవారం సాయంత్రం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా పి.వి .రమణయ్య బాధ్యతలు చేపట్టారు. ఆయన టంగుటూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేయుచూ బదిలీపై మద్దిపాడు వచ్చారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించి అధికారు లకు మంచి పేరు తెస్తాననిఅన్నారు.

## ఆర్డీఓను కలిసిన టీడీపీ నాయకులు



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ఆర్డీఓగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శివ కేశవర్ధన్ రెడ్డిని కనిగిరి పట్టణ టీడీపీ నాయకులు సోమవారం మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్డీఓను టీడీపి నాయ కులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్డీఓను కలిసిన వారిలో కనిగిరి పట్టణ టీడీపీ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసుల రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, ఒంగోలు పార్లమెంట్ కార్యని ర్వహక కార్యదర్శి తమ్మనేని వెంకట రెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు సంఘం అధికార ప్రతినిధి రాచమల్ల శ్రీనివాసుల రెడ్డి, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఐవి నారాయణ, బిసి సెల్ అధ్యక్షులు చింతలపూడి తిరుపాలు, కోట సురేష్, పెన్నా వెంకటేశ్వర్లు, నీలిశెట్టి అంజి నాయుడు, జిలాని, బ్రాక్, మున్నాఫ్, బాబు, రబ్బానీ, ఖాదర్ వలి, రవి, ము కుంద, కిరణ్, డీలర్ ఫిరోజ్, ముస్తాక్మీమ్, మన్సూరు పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్ఓగా ఉమా మహేశ్వరరెడ్డి బాధ్యతలు స్వీకరణ



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి రేంజ్ అటవీశాఖ అధికారిగా తుమ్మల ఉమామహేశ్వర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. కనిగిరి అటవీశాఖ అధి ,కారిగా వున్న కె.రామిరెడ్డి కావలి బదిలీ అయ్యారు. ఉదయగిరి ఎఫ్ఆర్ఓగా పనిచేస్తున్న టి.ఉమ మహేశ్వర్ రెడ్డి కనిగిరి ఎఫ్ఆర్ఓగా నియమి తుల య్యారు. నూతన ఎఫ్ఆర్ఓను అటవీశాఖ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరిం చిన అనంతరం అటవీశాఖ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు.

## దోర్నాలలో చెకుముకి సంబరాలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో దోర్నాలలోని ఇండియన్ హైస్కూల్ నందు చెకుముకి సైన్స్ సంబరాలు పరీక్ష సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్న పత్రాలను ఇండియన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ షేక్ చిన్న పీరా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు చెకుముకి సైన్స్ సంబరాల పరీక్ష ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు దగ్గుల రవీంద్రారెడ్డి, బోటుకు యల్లరావు, ఆ పాఠశాల ఉపాధ్యాయులు కంచర్ల రాఘవ, చల్లా బిందు, అరుణ, మంత్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన భట్టిప్రోలు శివారు అదేపల్లి గ్రామంలో ఏపీ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రామమందిరం వద్ద సోమవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఇన్చార్జి డాక్టర్ నాగసుధ పాల్గొని వైద్య సేవలు అందించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల నేప థ్యంలో అంటు వ్యాధులు, మలేరియా,డెంగ్యూ,వైర ల్ వ్యాధులు వ్యాపించి ఉన్నందున ఉన్నతాధికారుల ఆదే శాల మేరకు వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 176 మందిని పరీక్షించి సీజనల్ మరియు సాధారణ వ్యాధులకు సంబంధించిన మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యశాల కాంపౌండర్ జి వి జితేంద్ర,ఎం ఎన్ ఓ ప్రసాద్ రావు,ఆశా కార్యకర్తకే రమణ, సోషల్ వర్కర్ వి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ కార్యాలయానికి 46 వినతులు



బాపట్ల, మేజర్‌న్యూస్: అత్యంత ప్రాధాన్యతతో ఫిర్యాదు దారుల సమస్యలు చట్టపరిధిలో పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారులు వారి సమస్యలను స్వయంగా ఎస్పీ కి విన్నవించుకున్నారు. సమస్యలు క్షుణంగా విని, అర్జీలను పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి, త్వరితగతిన పరిష్కరించి భాదితులకు న్యా యం చేయాలని ఆదేశించారు. వివిధ సమస్యల పరి ష్కారం కొరకు పోలీస్ స్టేషన్లు/కార్యాలయాలకు వచ్చే ఫిర్యాదుదారులతో అధికా రులు,సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి చట్ట పరిధిలో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధిం పులు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు, ఇతర సమస్య లతో మొత్తం 46 మంది ఫిర్యాదు దారులు వారి సమస్యలు విన్నవించుకున్నారని తెలిపారు. అడిషనల్ ఎస్పీ టి.పి.వి రలేశ్వర్, సిఐ యు.శ్రీనివాసులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వివిధ వార్డుల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులు



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పురపాలక సంఘ పరిధిలో వివిధ వార్డుల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కోటి 37 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ కట్ట మంగ తెలిపారు సోమవారం రేపల్లె మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్మన్ కట్ట మంగ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వివిధ వార్డుల్లో సిసి రోడ్లు నూతనంగా నిర్మించేందుకు.. నూతనంగా ఫాగింగ్ యంత్రాన్ని కొనుగోలు చేసేందుకు కొత్తగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు వివిధ అభివృద్ధి పనులకు కోటి ముప్పై ఏడు లక్షలు రూపాయలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ప్రశాంత్ కుమార్ సమావేశంలో తెలిపారు. సమావేశంలో 9వ వార్డు వైసీపీ కౌన్సిలర్ బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా తమ వార్డులు అభివృద్ధి పనులు జరగడంలేదని టెండర్లు పిలుస్తున్నామంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారని వెంటనే టెండర్లు పిలిచి తొమ్మిదో వార్డులో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. 11వ వార్డు కౌన్సిలర్ గోగి నేని శోభారాణి మాట్లాడుతూ వార్డులలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని వెంటనే నివారించే చర్యలు చేపట్టాలని సమావేశంలో ఆమె ప్రస్తావించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ తూను గుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా, కమిషనర్ కే సాంబశివరావు మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు రోహిణి, జాన్ సామ్యూల్ మున్సిపల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ వై ప్రసాద్ రెవెన్యూ అధికారి రత్నాంజలి సానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు కో ఆప్షన్ సభ్యులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ నరసింహులు ఉద్యోగ విరమణ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తు పదవి విరమణ చేసిన ఎస్ నరసింహులకు మండలంలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఘన వీడ్కోలు పలికారు, పదవీవిరమణ సందర్భంగా మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవి విరమణ వీడ్కోలు సభలో ఎంపీడీఓ దంపతులను ముంద్లమూరు ఎంపీడీవో సత్కరించారు. టిడిపి మండల నాయకులు, ఎంపీపీ, మండలంలోని వివిధ శాఖల అధికారులు, మండలంలోని సర్పంచ్‌లు, జడ్పీటిసి బాపన్ రెడ్డి ఎంపీటీసిలు, ప్రజాప్రతినిధులు, సచివాలయాల సిబ్బంది పూలమాలతో శాలువాలతో సన్మానించి సాదర వీడ్కోలు పలికారు. అనంతరం 37 సంవత్సరాలు ఎంపీడీఓగా విధులు నిర్వహించి అతను చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయాల, సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులంతా బాధ్యతగా పనిచేయాలి: ఎంపీపీ తాటికొండ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ తాడికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ తప్పనిసరి గా హాజరై సమస్యలపై చర్చించినప్పుడే మండల అభివృద్ధి జరుగుతుందని ఆయన కోరారు. అధికారులు సమస్యలపై స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ప్రస్తుతం త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని దాన్ని పరిష్కారాన్ని కృషి చేయాలని తెలిపారు. గ్రామాల్లో రోగాలు ఎక్కువగా వస్తున్నందున వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందే విధంగా చూడాలన్నారు హౌసింగ్ సిబ్బంది ఇంటి నిర్మాణాలు వేగవంతం చేసి త్వరితగతి నపూర్తి చేయాలని తెలిపారు. జడ్పీటిసి సభ్యులు మారం వెంకటరెడ్డి మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న ఇళ్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూ డాలని తెలిపారు. ముఖ్యంగా గతంలో ఉన్న పెండింగ్ బిల్లు ను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరా రు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి ఇంఛార్జి ఎంపీడీవో కె.ఎస్ రాజు, డిటి ఇమ్మా నియేల్ రాజు, ఇంద్ర సేనా ఒడ్డి, సర్పంచులు ఎంపిటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

# కాపూరువారి పాలెంలో పోషకాహార అవగాహన ర్యాలీ



బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ దత్తత గ్రామమైన కాపురువారి పాలెం లో 12వ రోజు సేవా కార్యక్రమాన్ని నిర్వహిచారు. కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో పోషకాహార విలువలను, ఆహార భద్రతను, ప్లాస్టిక్ నిర్మూలన పరిశుభ్రత యొక్క ముఖ్యత్వాన్ని తెలిపేలా ర్యాలీ నిర్వహించారు. ఒక్క అడుగు స్వచ్ఛత వైపు, క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా, ప్లాస్టిక్కు నిషేధిద్దాం అనే నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో భాగంగా గ్రామ ప్రజలకు ప్లాస్టిక్ సంచులు ఉపయోగించడం వలన జరిగే సమస్యలు, ప్లాస్టిక్ అనేది ఆరోగ్యానికి హానికరం అని తెలిసేలా ప్లకార్డులు ప్రదర్శించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డా. బ్లెస్సి సాగర్, డా.ఈ గౌతమి అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్ర మంలో వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ ఫణీంద్ర కుమా ర్, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## బెల్టు షాపు నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్ట్



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న కంభం గ్రామంలో బెల్టు షాపు నిర్వహిస్తున్న ఓ వ్యక్తిని ఎస్ఐ నరసింహారావు అరెస్ట్ చేశారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తి వద్ద నుండి 40 క్వార్టర్ల (180 ఎంఎల్) మద్యం బాటిళ్లు, మూడు 750 ఎంఎల్ బాటిళ్లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ మండల పరిధిలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వివాహిత ఆత్మహత్య



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని శింగరపల్లి గ్రామంలో కుటుంబ కలహాలతో వివాహిత పురుగుల మందు తాగింది. రక్షించేందుకు కుటుంబ సభ్యులు మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమె అప్పటికే మృతి చెం దినట్లుగా పరీక్షించిన వైద్యులు నిర్ధారించారు. వివాహిత ఆత్మహత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు.

## పేకాటస్థావరాలుపై దాడులు నిర్వహించిన ఎస్ఐ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవాని పాలెం మండల పరిధిలోని మండేవారిపాలెంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐ స్వామి శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి ఐదు గురుని అదుపులో తీసుకొని వారి వద్ద ఉన్న నగదును 2550/- స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలి: ఎస్ఐ స్వామి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు పోలీస్ స్టేషన్ నందు జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ స్వామి శ్రీనివాస్ రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.అందరు సత్ప్రవర్తనతో మెలగాలి హింసావాదాన్ని విడనాడాలని, శాంతి భద్రతలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆటంకం కలిగించరాదని హెచ్చరించారు.

# పదిహేను అంశాలు.. పదిహేను నిముషాల్లో ముగిసిన సాధారణ సమావేశం





**ప్రజాప్రతినిధులు చిత్రపటాలు తొలగింపును ప్రశ్నించిన తెదేపా కౌన్సిలర్లు**

**కుక్కల బెడదపై మాట్లాడిన కౌన్సిలర్ రజిని**

**తెదేపాకు మద్దతు పలికిన వైస్ చైర్మన్, ఇద్దరు కౌన్సిలర్లు**

అద్దంకి, మేజర్‌న్యూస్:అద్దంకి పురపాలక సంఘం సాధారణ సమావేశం పదిహేను నిమిషాల్లో ముగిసింది. ఉదయం 11 గంటలకు చైర్ పర్సన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ అధ్యక్షత వహించారు. 15 అంశాలతో కూడిన అజెండాలోని అంశాలను 15నిమోషాల్లో ఆర్ఐ అర్జునరావు చదివి వినిపించగా సభ్యులు ఎలాంటి చర్చ లేకుండా ఆమోదించారు. పురపాలక సంఘం అనుమతి పొందిన ఐదు పనులకు సంబందించిన గుత్తేదారు మరణించిన కారణంగా రూ.22.84 లక్షల విలువైన పనులను రద్దు చేశారు. ఈనెలాఖరుతో గడువు ముగియనున్న 25 మంది పారిశుద్ధ్య కార్మికులు, 13 మంది ఇంజనీరింగ్ సహాయకులను తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు కొనసాగించే విధంగా తీర్మానించారు. కొద్దిపాటి అభివృద్ధి పనులతో కూడిన అంశాలను సభ్యులు ఆమోదించారు. సమావేశం ముగిసిన తరువాత ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి చిత్రపటాలు తొలగింపుపై 12వ వార్డు కౌన్సిలర్ ఆత్తులూరి రమేష్‌బాబు ప్రశ్నించారు. వెంటనే ఆయా చిత్రపటాలను ఏర్పాటుచేస్తామని కమిష నర్ బదులిచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇళ్లు పొందిన వారు మార్చి నెలాఖరులోపు నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు.

**తెదేపాకు జై కొట్టిన వైస్ చైర్మన్, 8, 10వ వార్డు కౌన్సిలర్లు..**

అద్దంకి పురపాలక సంఘంలోని వైకాపాకు చెందిన వైస్ చైర్మన్ దేసు పద్మేష్, 8, 10 వార్డు కౌన్సిలర్లు బి.వెంకటేశ్వర్లు, కొమ్మాలపాటి సుధీర్లు తెదేపాకు జైకొట్టారు. మొత్తం 20 మంది కౌన్సిలర్లున్న పాలకమండలిలో 13 మంది వైకాపా, ఏడుగురు తెదేపా తరపున విజయం సాధించారు. గడిచిన సాధారణఎన్నికల సమయంలో 13,19 వార్డు కౌన్సిలర్లు కొణిజేటి విజయలక్ష్మి, యేజెండ్ల నాగరాజు తెదేపాలో చేరారు.

వైస్ చైర్మన్ పద్మేష్, 10వ వార్డు కౌన్సిలర్ సుధీర్ తోపాటు 8వ వార్డు కౌన్సిలర్ వెంకటేశ్వర్లు కూడా తెదేపాకు మద్దతు తెలపడంతో పాలకమండలిలో తెదేపా బలం 12కు తిరిగింది. దీంతో వైకాపాకు ఎనిమిది మంది మాత్రమే మిగిలారు. దీనికి అనుగుణంగా సాధారణ సమావేశంలో తెదేపా కౌన్సిలర్ల పక్కన కొత్తగా చేరిన వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు సీట్లు కేటాయించడం విశేషం.

# ర్యాపిడ్ ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో పొదిలి బాలుడు సత్తా



పొదిలి, మేజర్‌న్యూస్: కడపలో జరిగిన వన్డే రాష్ట్రస్థాయి రాపిడ్ ఓపెన్ చేస్ టోర్నమెంట్‌లో పొదిలికి చెందిన బాలుడు షేక్ అర్వాన్ సత్తా చాటాడు. అండర్ 7 విభాగంలో పొదిలి కి చెందిన అనే బాలుడు అర్వాన్ మంచి ప్రతిభ కనబరిచారు. దాదాపు వందల మంది పోటీదారులు పాల్గొనగా అందులో మన పొదిలికి 5వస్థానం రావటం గొప్ప విషయం. ఈ టోర్నమెంట్‌లో మన పొదిలికి 5వ స్థానం రాబట్టిన అర్వాన్ వారి తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐగా అరుణకుమారి



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐగా టి.అరుణకుమారి ఉద్యోగ బాధ్యతలు సోమవారం చేపట్టారు. ఎక్కడ పనిచేసిన ఎక్సైజ్ సీఐ విఘ్నేశ్వర రావు జిల్లా ఎక్సైజ్ స్క్వాడ్ అధికారిగా బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అరుణ కుమారి మాట్లాడుతూ గ్రామాలలో నాటు సారా ఎక్కడైనా తయారు చేస్తున్నట్లు సమాచారం అందితే చర్యలు తీసుకుంటామన్నారు. అనాధికార మద్యం షాపులు నిర్వహించే వారిపై దాడులు నిర్వహించి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ఎంపీడీవోగా వసంతరావు నాయక్ బాధ్యతలు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు నూతన ఎంపీడీవోగా వి.వసంతరావు నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన దొనకొండ మండలంలో ఎంపీడీవోగా పనిచేస్తూ సాదారణ బదిలిలో భాగంగా పుల్లలచెరువు ఎంపీడీవోగా వచ్చినట్లు తెలిపారు. గతంలో ఈయన ఇదే మండలంలో ఈఓపిఆర్డిగా పనిచేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది శాలువ కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# మంచినీటి సమస్య పరిష్కరించాలని ధర్నా



దొనకొండ, మేజర్‌న్యూస్: పంచాయతీలోని ఎర్రబాలెం గ్రామంలో నీటి సమస్యను వెంటనే తీర్చాలని సిపిఐఎం ర్యాలీ నిర్వహించి ఎంపీడీవో శ్రీదేవికి వినతిపత్రం అందించారు. గ్రామంలోని క్రిస్టియన్ పాలెంలో త్రాగునీరు పశువులకు గత కొంతకాలం నుండి నీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎన్ఏపీ నీటిని ట్యాంక్ సరఫరా చేసి అందించేవారు. ఇప్పుడు నీటి సరఫరా ఆగిపోయింది. గ్రామంలోని డీ బోర్డ్ గత 40 రోజుల నుంచి పనిచేయక నీటి కోసం చాలా ఇబ్బందులు పడుతున్నారు. త్రాగునీరు అందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఆఫీస్ వద్ద ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, కర్ణ హనుమయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చీరాల రాంనగర్‌లో పోలీసుల కార్డన్ సెర్చ్

## 2వేల లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

## 30 లీటర్ల నాటు సారా, 30 బైకులు, 3 ఆటోలు స్వాధీనం



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని రామంనగర్‌లో పోలీసులు కార్టన్ సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో తెల్లవారు జామున 4 గంటల నుంచి ఇళ్లలో సోదాలు మొదలుపెట్టారు. 132 మంది పోలీసు సిబ్బంది 15 బృందాలుగా ఏర్పడి చీరాల డిఎస్పి జగదీష్ నాయక్, డిస్టిక్ ఫోర్స్ డిఎస్పి చంద్రమోహన్ నేతృత్వంలో ప్రతి ఇంటిని జల్లెడ పట్టారు. ఈ దాడులలో ఇళ్ల మధ్య అక్రమంగా నిల్వ ఉంచిన 2వేల లీటర్లు బెల్లం ఊటను ధ్వంసం చేశారు. అదేవిధంగా 30 లీటర్ల నాటు సారాతో పాటు 30బైకులు, 3ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సందర్భంగా డిఎస్పి జగదీష్‌నాయక్ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక విధానాలకు రాంనగర్ ప్రజలు దూరంగా ఉండి జనజీవనంలో కలవాలన్నారు. సన్మార్గంలో నడిచిన ప్రతి ఒక్కరికి ఉన్నతాధికారులతో మాట్లాడి ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. నేరాలకు పాల్పడుతూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలను చేపడుతున్న వారిని ఏమాత్రం ఉపేక్షించమని డి.ఎస్.పి హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐలు శేషగిరిరావు, శ్రీనివాసరావు, నాగభూషణం, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్తున్న శ్రీనివాసరావుకు సన్మానం

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో ప్రస్తుతం జరుగుతున్న సాధారణ బదిలీల్లో భాగంగా దోర్నాల జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు యర్రగొండపాలెం ఎంపీడీఓ కార్యాలయానికి బదిలీపై వెళ్తుండగా దోర్నాలలో ఎంపీపీ భర్త గుమ్మా పద్మజా యల్లేష్, ఎం.ఈ.ఓ బి.మస్తాన్ నాయక్, ఎంపీటీవో ఎం.నాసర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ మోహన్ రావు, కృపాచారి బ్రహ్మాచారి, సచివాలయం సెక్రెటరీ, వైసీపీ నాయకులు ఒంటేరు రవణయ్య, వెంకటరెడ్డి, కాశీరాములు తదితరులు శాలువాతో సత్కరించి పూలమాల వేసి సన్మానించారు.

# ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆందోళన

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ఆర్డీవో కార్యాలయం ఎదుట రైతులు ఆందోళన చేపట్టారు. చీరాల -పేరాల చిట్టివాద పొలాలకు తక్షణమే సాగునీరు అందించాలని రైతుల పట్టుబట్టారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంతో చీరాలలోని 10వేల రైతు కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని వెంటనే సమస్య పరిష్కరించాలని ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం నాయకులు రమణయ్య మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించేందుకు ముందుకొచ్చి నర్సయపాలెం లాకుల వద్ద నుంచి చీరాల వరకు కాలువలు బాగుచేసేందుకు 9లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు అయితే గత ప్రభుత్వంలో పనిచేసిన ఇరిగేషన్ అధికారులు ప్రస్తుతం కూడా కొనసాగుతూ కాలువలకు ఏమాత్రం మరమ్మతులు చేయలేదన్నారు. దింతో ఎకరాకు రూ.10వేలు చొప్పున ఖర్చుపెట్టి నారుమడులు పోసిన రైతులు నీరులేక విలవిలాడుతున్నారన్నారు. ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

# పురపాలక అభివృద్ధికి సంపూర్ణ సహకారం: తెదేపా కౌన్సిలర్లు




అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పురపాలక సంఘం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెదేపా కౌన్సిలర్లు అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ డి. రవీంద్రను ఆయన ఛాంబర్‌లో సోమవారం ఉదయం తెదేపా కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చంతో సత్కరించారు. మేజరు పంచాయతీగా ఉన్న అద్దంకికి నగరపంచాయతీగా,నాల్గవశ్రేణి పురపాలక సంఘంగా మార్చడంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విశేష కృషి చేశారని 13వ వార్డు కౌన్సిలర్ కొణిజేటి విజయలక్ష్మి అన్నారు. అనంతరం పట్టణంలోని పలు సమస్యలు అభివృద్ధి పనులపై చర్చించారు. రానున్న కాలంలో పురపాలక సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామని వెల్లడించారు. తెదేపా కౌన్సిలర్ల తోపాటు నేతలు రంగిశెట్టి సాంబశివరావు(లహరి), మాగులూరి గోపాలకృష్ణ, అంకం నాగరాజు, గుంటూరు మాధవరావు, జిలానీ, తదితరులు ఉన్నారు.

# ముగిసిన పోషణ మహోత్సవాలు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ సమావేశపు మందిరంలో సోమవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇన్చార్జి ఐసిడిఎస్ అధికారి నిలోఫర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు సమతుల్య ఆహారాన్ని ప్రతిరోజు తినాలని మనం తినే ఆహారంలో ఆకుకూరలు కూరగాయలు, పాలు, గుడ్లు ఉండేలా చూసుకోవాలని మరి ముఖ్యంగా చిరుధాన్యాలను మనం తినే ఆహారంలో తీసుకోవాలని తెలిపారు. ఎంపీడీవో ఏవి రంగనాయకులు మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు అధికంగా ఆహారం తీసుకోవడం వలన మేలు జరుగుతుందన్నారు. మండల తహసిల్దార్ జితేంద్ర మాట్లాడుతూ పోషణ మహోత్సవాలు నిర్వహించడం వలన గర్భవతులు బాలింతలకు తెలియని విషయాలు తెలుసుకోవడం మేలు జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు విజయలక్ష్మి, నాగ చెంచులక్ష్మి, గాలెమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# వాడరేవులో స్వచ్‌సాగర్ సురక్షిత సాగర్




చీరాల, మేజర్‌న్యూస్: స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ లక్ష్యంగా జరుగుతున్నాయని, స్వామూహిక భాగస్వామ్యంతోనే ఇది సాధ్యమని నెహ్రూ యువకేంద్ర సంఘటన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచాలకులు అంషుమన్ ప్రసాద్ దాస్ అన్నారు. భారత ప్రభుత్వం క్రీడా, యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువకేంద్ర గుంటూరు మరియు కార్డ్స్ ఎన్‌జిఓ సంయుక్త అద్వర్యంలో ఓడరేవు బీచ్‌లో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమాన్ని స్వచ్ సాగర్ సురక్షిత సాగర్ అనే థీమ్‌తో జరిగింది. ముఖ్య అతిథి ప్రసాద్ దాస్ మాట్లాడుతూ సముద్ర తీరాన్ని బాధ్యతాయుతంగా వినియోగించడం, వ్యర్థాలను వేరు చేయడం వంటి కార్యక్రమాలతో పర్యావరణం పట్ల ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలన్నారు. అలాగే స్వచ్ఛత కార్యక్రమాన్ని ఒక సామాజిక ఉద్యమంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గుంటూరు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయిదేవిరెడ్డి, కార్డ్స్ ఎన్‌జిఓ అధ్యక్షులు నాదెండ్ల కోటేశ్వరరావు, మెడికల్ ఆఫీసర్ శ్రీదేవి, జయరాజ్, ఈఓఆర్డీ బాపూజీ, పంచాయతీ సిబ్బంది, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 2న మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 2వ తేదీన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయం నుండి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 8.30కి నగరంలోని రామ్ నగర్ 2వ లైన్లో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందు బాటులో ఉంటారు. 9.30కి ఒంగోలులో గాంధిరోడ్డులో గాంధి జయంతి సందర్భంగా గాంధి విగ్రహానికి పుష్ప మాలంకరణ కార్యక్రమంలో పాల్గొంటారు. 10గంటలకు ఒంగోలులో మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గాంధి జయంతి సందర్భంగా కార్పొరేషన్ సిబ్బంది నిర్వహించుచున్న 'స్వచ్ఛత భారత్ దివస్' కార్యక్రమాలలో పాల్గొంటారు. 11కి మద్రిపూడి గ్రామంలో గాంధి జయంతి సందర్భంగా జిల్లా పంచాయతి రాజ్ శాఖ వారు నిర్వహించు ప్రత్యేక గ్రామ సభలో పాల్గొంటారు. 1.30కి ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. 5.30 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## నారాయణ ఒలంపియాడ్‌లో ముందస్తు దసరా సంబరాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులో ధారావారితోటలో ఉన్న నారాయణ ఒలంపియాడ్ స్కూల్‌లో సోమవారం కన్నుల పండుగగా దసరా సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు నవ దుర్గల వేషధారణలతో, చక్కని నృత్య ప్రదర్శనలతో రంగుల రంగ వల్లికలతో, బొమ్మల కొలువులతో అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఏజీఎం పెద్దిరెడ్డి, కో ఆర్డినేటర్స్ వేదవతి, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవిలు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి పండుగ ప్రాధాన్యతను వివరించారు. ఎప్పటికైనా మంచి చెడపై గెలుస్తుందని, స్త్రీ శక్తిని గురించి చక్కని ఉపన్యాసాన్ని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

## వైస్ చాన్సిలర్ మూర్తిని కలిసిన బీవి సాగర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: బాలల హక్కులు చట్టాలపై పరిశోధన చేసే యూనివర్సిటీ స్కాలర్స్‌కు, పీజీ, పీహెచ్డీ విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, దేశంలోని వివిధ సంస్థలు చేసిన పరిశోధన నివేదికలును ఆంధ్ర కేసరి యూనివర్సిటీ లైబ్రరీకి విద్యార్థిని విద్యార్థులు చదువుకోటానికి చాలా ఉపయోగకరమని ఒంగోలు ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్( ఉపకులపతి) డివిఎస్ మూర్తి పేర్కొన్నారు. సోమవారం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బీవి సాగర్ యూనివర్సిటీ విద్యార్థులకు ఉపయోగ కరంగా ఉండే బాలల హక్కులు వారి చట్టాలు అమలుపై వివిధ సంస్థలు రూపొందించిన నివేదికలను వైస్ ఛాన్స్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమం లో హెల్ప్ కోఆర్డినేటర్ ముక్తినూతలపాటి మురళీకృష్ణ పాల్గొన్నారు.

# అర్జీదారుల్లో సంతృప్తిని నింపాలి

**సత్వరమే ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలి**

**'మీకోసం'లో కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం**




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందని, అర్జీదారుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, లోకేశ్వరరావు, కుమార్, సునీల్ కుమార్లతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించి క్షేత్రస్థాయిలో అర్జీదారులు ఎదుర్కొంటున్న అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో అర్జీదారులు వస్తారని, వచ్చిన సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోను బియాండ్ ఎస్ఎల్ఎ లేకుండా అర్జీల పరిష్కారతీరు ఉండాలన్నారు. అర్జీదారుల సమస్యలను పరిష్కరించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీ దారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్, రీ ఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కర తీరు ఉండాలన్నారు. జిల్లా అధికారులు వారి సిబ్బంది ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించబోనని హెచ్చరించారు. ఈరోజు నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో 227 వినతులు వచ్చాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి శ్రీమతి వసుంధర, ఐసిడిఎస్ పిడి మాధురి, జడ్పీ సీఈవో బి. చిరంజీవి, డిపిఓ ఉషారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస రావు, సిపిఓ వేంకటేశ్వరరావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, డిఎంఅండ్‌హెచ్ఓ డా. సురేష్ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి డా. బేబి రాణి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# నూకసానికి ప్రముఖుల అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమతులైన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీని పలువురు ప్రముఖులు అభినందించారు. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ డైరెక్టర్ కుర్ర అప్పారావు, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భోజనం అయిన శ్రీనివాస యాదవ్, కృష్ణా జిల్లా బీసీ నాయకులు నూకసాన్ని కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు. శాలువాతో ఘనంగా సత్కరించారు.

# ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం అందేలా చర్యలు :జిల్లా ఎస్పీ




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి 97 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదిదారులతో ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల వివరాలు సవివరంగా అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోని, భాధితులకు న్యాయం అందించాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కారించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, అత్తరింటి వేదింపులు, చీటీ పాట మోసాలు, ఇతర ఫిర్యాదులు ఉన్నాయి. పట్టణాలు, గ్రామాల్లో బాగా తెలిసిన, మంచి వ్యక్తులు, వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ, చిరు ఉద్యోగులు నడిపే అనధికార చీటీ పాటల్లో డబ్బులు కట్టరాదని, అటువంటి వ్యక్తులు వద్ద చీటీలు కడితే వారు దివాలా తీసినట్టు ఐపి పెట్టుకొని పారిపోవటం జరుగుతుందని, వడ్డీ వస్తుందని అత్యాసకి పోయి పాడుకున్న సొమ్మును చీటీ నిర్వాహకులకే ఇవ్వడం లాంటివి చేయకపోవడం మంచిది కాదని, ప్రజలు ప్రభుత్వం నుంచి గుర్తింపు పొందిన చీటీ నిర్వాహకుల వద్ద మాత్రమే డబ్బులు కట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎస్.వి శ్రీధర్ రావు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఐటీ కోర్ సీఐ వి.సూర్యనారాయణ, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్యానెల్ అడ్వొకేట్ బివి. శివరామకృష్ణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబును కలిసిన నూకసాని



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సోమవారం వెలగపూడి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యాటకశాఖ సంబంధించి పలు సూచనలు సలహాలు తెలియజేసినట్లు నూకసాని తెలిపారు.

# హిజ్రాలు సమాజంలో ఆత్మగౌరవంతో బ్రతకాలి

## – బలవంతపు వసూళ్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు: జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హెచ్చరిక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : హిజ్రాలు ఎదుర్కొంటున్న సామాజిక వివక్ష, అణచివేత నుండి సగర్వంగా సభ్య సమాజంలో తల ఎత్తుకొని బ్రతకాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హిజ్రాలకు ఉద్బోధించారు. కొందరు హిజ్రాలు చేస్తున్న, బలవంతపు వసూళ్లు, అసాంఘిక కార్యకలాపాలు వలన, సభ్య సమాజంలో హిజ్రాలను చిన్న చూపు చూస్తున్నారని, అటువంటి పనులను మానుకుంటే, హిజ్రాలు కూడా సభ్య సమాజంలో సగౌరవంగా జీవించగలుగుతారని వారికి హితబోధ చేశారు. హిజ్రాలు గ్రూపులుగా విడిపోయి శాంతి భద్రతల సమస్యను కల్పించడం, వ్యాపార సంస్థల ప్రారంభోత్సవాలలో బలవంతపు వసూళ్లకు పాల్పడడం, బిక్షాటన పేరుతో అశ్లీలమైన దుస్తులను తొలగించడం వంటి పనుల వలన హిజ్రాల ఆత్మగౌరం దెబ్బతింటున్నదని పేర్కొన్నారు. వారు ఇటువంటి సంఘ వ్యతిరేక కార్యక్రమాలను మానుకుని వృత్తులను, ప్రత్యామ్నాయ జీవన ఉపాధి మార్గాలను అన్వేషించాలని హితబోధ చేశారు. హిజ్రాల సంస్కరణ కోసం ఒకవైపు చర్యలు తీసుకుంటూనే ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, శాంతి భద్రతలకు విఘాగం కలిగించే పనులను సహించబోమని హెచ్చరించారు. హిజ్రాల జీవన ప్రమాణాలు పెంచడానికి, ప్రభుత్వ పథకాలు రాయతీలు వారికి వర్తింప చేసేలా ప్రభుత్వ శాఖలతో సంబంధిత మంత్రిగారితో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సంబంధిత శాఖ మంత్రి డోల బాలవీర ఆంజనేయులు కూడా హిజ్రాల జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రభుత్వం తరుపున తెలియచేసారు. అందులో 1)రేషన్,2) పెన్షన్, 3) డ్వాక్రా గ్రూపులు, 4)చిన్నచిన్న వ్యాపారాలు చేసుకొనటానికి లోన్లు, ఒక జిల్లాస్థాయి పోలీస్ అధికారి తమను అమ్మ అని సగర్వంగా పలకరించడం, తమ సమస్యలను సానుకూలంగా విని, పరిష్కార మార్గాలు సూచించడం తమ జీవితాలలో ఇదే మొట్టమొదటిసారి అని తమ చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఎస్పీ గారి సూచనల మేరకు తాము ఈరోజు నుంచి పరివర్తన చెంది, లైంగిక, అసాంఘిక కార్యకలాపాలు మానుకుంటామని, ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు వైపు అడుగులు వేస్తామని హిజ్రాలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, ఒంగోలు తాలూకా సీఐ అజయ్ కుమార్, ఆర్ఐలు రమణా రెడ్డి, సీతారామరెడ్డి, ఎస్సైలు పాల్గొన్నారు.

## బొట్లగూడూరులో 'ఇది మంచి ప్రభుత్వం'

### ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసిన అడుసుమల్లి నరసింహులు



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ఉపయోగపడే మంచి ప్రభుత్వం అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీఅచ్చమాంబ దేవస్థాన కమిటీ చైర్మన్ అడుసుమల్లి నరసింహులు అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని బొట్లగూడూరు పంచాయితీలోని అప్పమాంబపురం గ్రామములో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటై వందరోజుల పూర్తయిన సందర్భంగా అడుసుమల్లి నరసింహులు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి వందరోజుల ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చుంచు మాల్యాద్రి, అల్లూరి మాల్యాద్రి, అడుసుమల్లి సురేష్ బాబు, బొమ్మినేని వెంకటేశ్వర్లు, మన్నే పాపయ్య, బొమ్మినేని వెంకట నారాయణ, మెలింగి జనార్దన్, మొరుబోయిన నారాయణ, రాపురి నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓగా కేశవర్ధన్ రెడ్డి బాధ్యతలు



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నూతన ఆర్డీఓగా జి.కేశవర్ధన్ రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సంధర్భంగా బదిలీ అయిన ఆర్డీఓ జాన్ ఇర్విన్ నూతన ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డికి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కనిగిరి డివిజన్ లోని ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## వార్డు మెంబర్ మృతికి సంతాపం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వి.బైలు గ్రామపంచాయతీ వార్డు మెంబర్, వైసిపి నాయకులు బత్తుల బాలగురవయ్య అనారోగ్యంతో సోమవారం మృతిచెందగా మృతునికి మండల కోఅప్షన్ సభ్యుడు పఠాన్ మహబూబ్, పలువురు వైసిపి నాయకులు నివాళులర్పించి మృతుని కుటుంబసభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా బాలగురవయ్య మృతదేహానికి నివాళులర్పించిన వారిలో కోఅప్షన్ పఠాన్ మహబూబ్, సర్పంచ్ డి.వెంగళరావు, వైసిపి నాయకులు బత్తుల శ్రీనివాసులు, గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఉన్నారు.

## విద్యుత్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి

### – 1104 యూనియన్ డిమాండ్ –

కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యుత్ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని 1104 యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మూడవ రోజు సోమవారం మధ్యాహ్నం భోజనం విరామ సమయంలో ఈఈ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ సమస్యలపై ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 డివిజన్ మేనేజ్మెంట్ నోటీసు ఇచ్చిన ఆ సమస్యలను పరిష్కరించలేదన్నారు.

గత ఏడాది పదవీ విరమణ చేసిన ఉద్యోగికి ఇప్పటివరకు పెన్షన్ సౌకర్యం కల్పించకపోవడం దారుణమన్నారు. గత సంవత్సరం విద్యుత్ స్తంభంపై ఎక్కి పని చేస్తూ విద్యుత్ షాక్ గురై కిందపడి హాస్పిటల్లో వైద్య సేవలు చేయించుకున్న కాలానికి స్పెషల్ డిసేబుల్టీ లీవు మంజూరు చేయకుండా వారి కుటుంబాలు అప్పులు పాలయ్యేలాగా ప్రవర్తిస్తున్న డివిజన్ మేనేజ్మెంట్ పై జిల్లా మేనేజ్మెంట్ లేదా జోనల్ మేనేజ్మెంట్ వారు విచారణ చేసి తప్పు చేసిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎల్ఎస్ఎస్ అనిల్ కుమార్, కార్యదర్శి హరికృష్ణ, కోశాధికారి జి.రమేష్, వైస్ ప్రెసిడెంట్ ఎస్.గోపి, సీనియర్ కార్మిక నాయకుడు మల్లయ్య పాల్గొన్నారు.

## ముగిసిన పోషకాహార మాసోత్సవాలు




కనిగిరి, మేజర్‌న్యూస్: గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకొంటే పుట్టబోయే బిడ్డ తల్లి ఆటోగ్యవంతంగా ఉంటారని ఐసిడిఎస్ గురవాజిపేట పర్యవేక్షకురాలు ఎమ్‌విఎస్ పార్వతి తెలిపారు. మండలంలోని లింగారెడ్డిపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో పోషకాహార మాసోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పోషకాహార ప్రాముఖ్యతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. .పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలు తెచ్చిన పోషక పదార్థాలను లోగో రూపంలో ప్రదర్శించి, బాలికలకు పోషణ ఆహార ప్రాముఖ్యతను వివరించారు. ఆహారంలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, కొవ్వులు, మినరల్స్, విటమిన్లు ఇవన్నీ కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. బాలికలకు 18 సంవత్సరములు నిండు వరకు వివాహం చేసుకోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిహెచ్ నాగార్జున రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కె.మాధవ శర్మ ఎం.ఎల్‌హెచ్‌పి ఎస్‌కే నాగూర్ మీరా, ఏఎన్ఎం టి.శాంతమ్మ, ఆశ వర్కర్ నాగమణి, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సంధర్భంగా వైద్యశాలలో గుండె పరీక్షలకు సంభందించిన ఈసీజీ పరికరం పనితీరును పరిశీలించారు. ప్రభుత్వ వైద్యశాలలో గుండెకు సంభదిత వ్యాధులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. హార్ట్ స్ట్రోక్‌కు గురై వైద్యశాలకు వచ్చే రోగులకు ఖరీదైన ఇంజక్షన్లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ ఉన్నారు.

## ఈవోఆర్‌డిగా ఎన్‌విజి కే.మూర్తి బాధ్యతలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పంచాయతీ విస్తరణ అధికారిగా చిన్నగంజాం మండలంలో పనిచేస్తున్న ఎన్‌విజి కే. మూర్తి కొత్తపట్నం మండలానికి బదిలీపై రావడం జరిగింది. సోమవారం సాయంత్రం ఈవోఆర్‌డి కార్యాలయంలో కొత్తపట్నం పంచాయతీ విస్తరణ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఈఓఆర్‌డిగా గత ఐదు సంవత్సరాలు పనిచేసిన బాల చెన్నయ్య ఒంగోలు మండలం పరిషత్ కార్యాలయానికి బదిలీపై వెళ్లడం జరిగింది. పంచాయతీ కార్యదర్శులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎన్ వి జి కే మూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## ఎంపీడీవోగా శ్రీకృష్ణ బాధ్యతలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పారా శ్రీకృష్ణ బాధ్యతలు చేపట్టారు. సోమవారం ఎంపీడీవోగా పొదిలి మండలం నుండి కొత్తపట్నం కు రావడం జరిగింది. 1999 బ్యాచ్‌లో రిక్రూట్మెంట్ జరిగి ఈ ఓ ఆర్డిగా కనిగిరి మండలానికి నియమితులయ్యారు. 2015 వ సంవత్సరంలో ఎంపీడీవో గా పదోన్నతి పొంది తర్లుపాడు ,పొదిలి, ముప్పాళ్ళ మండలాల్లో పనిచేసి కొత్తపట్నంకు రావడం జరిగింది అన్నారు.

మండల సిబ్బంది సహాయ సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. మండల పరిషత్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో శ్రీకృష్ణ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి పుష్పగు చ్చాలు ఇచ్చారు.

## తహసిల్దార్ నాగలక్ష్మిని కలిసిన టిడిపి నాయకులు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాళ్లూరుకి నూతనంగా వచ్చిన తాసిల్దార్ నాగలక్ష్మి తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డిలు కలిసి బొకే అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు మనం రమేష్ బాబు, గుజ్జుల సుబ్బారెడ్డి, గోపి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి (చందన), మాజీ చైర్మన్ సానే ఆంజనేయులు, చాట్ల ఇమ్మానియేలు పాల్గొన్నారు.



## గాంధీ జయంతి నాడు మాంసం విక్రయాలు జరపకూడదు




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గాంధీ జయంతి నాడు మాంసం విక్రయాలు జరుపకూడదని ఆదేశాలు జారీ చేశారు బాపట్ల మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారము గాంధీ జయంతి సందర్భముగా బుధవారం బాపట్ల పట్టణము నందు మంసాహారం నిషేదించడమైనది. జంతు వధశాల మసివేయబడును కావున మాంసము వ్యాపారస్థులు, చికెన్ స్టాల్స్ వారు చేపల వ్యాపారస్థులు తమ అంగళ్ళు మూసివేయాలని కోరారు. హొటల్స్, రెస్టారెంట్స్ వారు కూడా మాంసాహరం విక్రయము నిలిపివేయాలని ఆదేశించారు. ఇందుకు భిన్నముగా వ్యవహరించు వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొనబడునని తెలియజేశారు మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్.

## ఎస్ఐ సుమన్‌ను సత్కరించిన టీడీపీ మైనారిటీ నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోలీసుస్టేషన్ యస్ఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా యస్ఐ ఆర్.సుమన్‌ను ఆదివారం రాత్రి మండలానికి చెందిన తెలుగుదేశం మైనారిటీ నాయకులుకలిసి శాలువాతో సత్కరించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరు సహకరించాలని అదేవిధంగా గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలని ప్రజాసమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక కృషి చేస్తానని ఎస్ఐ సుమన్ నాయకులకు తెలిపారు. యస్ఐను కలిసినవారిలో మండల టిడిపి మైనారిటీ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్లా, యువనేత ఆర్.కె.వలి, షేక్ మహబూబ్ బాషా, షేక్ ఖాజా, మహబూబ్, అబ్దుల్, షేక్ హాజీమాలన్, పలువురు నాయకులు ఉన్నారు.

## కార్యకర్తలను పరామర్శించిన దద్దాల



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్డిగారి కొత్తపల్లి పంచాయితీకి చెందిన పలువురు కార్యకర్తలను కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ పరామర్శించారు. సోమవారం ఆర్.కె.పల్లె గ్రామానికి వెళ్లిన దద్దాల గ్రామానికి చెందిన వినుకొండ నాయబ్ రసూల్, మామిళ్లపల్లి నారాయణరెడ్డిలు ఇటీవల మోటారుబైకు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలియడంతో ఇరువురు కార్యకర్తలను దద్దాల పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరితగతిన కోలుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుని సూచించారు. ఈ కార్యక్రమంలో దద్దాల నారాయణ వెంట సర్పంచ్ ఏ.లక్ష్మీదేవి శేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ దుద్దుకూరి శ్రీనివాసులు, నాయకులు బి.వెంకటయ్య, ఏ.చినవెంకటరెడ్డి, పలువురు నాయకులు, స్థానిక కార్యకర్తలు ఉన్నారు.

## పింఛను పంపిణీ 100శాతం పూర్తి చేయాలి: ఎస్.టి.ఆర్

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పిలుపు మేరకు మంగళవారం ఉదయం 6.00 లనుండి జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతి నాయకుడు సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## 3వ నుండి 12వ తేదీ వరకు దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో వేంచేసి యున్న శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం లో ఈనెల మూడవ తేదీ నుండి 12వ తేదీ వరకు దేవస్థానంలో 'దేవి శరన్నవరాత్రి'మహోత్సవాలు అంగరంగ వైభవంగా,భక్తిశ్రద్ధలతో జరుగుతాయని దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన శక్తివంతమైన నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారిని దర్శించిన భక్తులకు సర్వ శుభములు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయని అన్నారు.నవరాత్రి ఉత్సవాల ప్రారంభం రోజు అయిన మూడవ తేదీ నుండి 12 వరకు ప్రతిరోజు అమ్మవారికి ప్రీతికరమైన"మంచి ముత్యము"తో అష్టోత్తర శతనామావళితో సామూహిక కుంకుమ పూజలు మరియు బతుకమ్మ పూజలు నిర్వహించబడతాయన్నారు.5వ తేదీ బాలబాలికలచే కోలాట ప్రదర్శన,6న శ్రీ వాసవి అమ్మవారి సంకీర్తనలు,కోలాటం,7న కుమారి పూజలు,8న ధనలక్ష్మి అమ్మవారికి ముత్యపుశంఖుతో 150 మంది మహిళలచే సామూహిక కుంకుమ పూజ,9న శ్రీసరస్వతి అమ్మవారికి సామూహిక పూజ,సాయంత్రం సువాసిని-నవదుర్గల పూజా కార్యక్రమం,10న అమ్మవారి ఉత్సవ మూర్తికి నవరస ఫల సహిత పంచామృతాలతో ప్రత్యేక అభిషేకం, 11న కూచి పూడి-జానపద నృత్య ప్రద ర్శ న,12న సెమీ పూజ నిర్వహించబడతాయని సాయిబాబా తెలిపారు. ఉత్సవాల సందర్భంగా పది రోజులపాటు మహిళా కమిటీ ఆధ్వర్యంలో లక్కీ డీప్ ప్రైజులు ఇవ్వబడతాయని తెలిపారు.దేవీ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆలయంలోని వాసవి మరి యు పార్వతి అమ్మవార్లను నిత్యం ప్రత్యేక అలం కారాలతో భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులు దేవస్థానంలో జరిగే ఈ కార్యక్రమాలను వీక్షించాలని సాయిబాబా కోరారు. సమావేశంలో దేవస్థాన కమిటీ సభ్యు లు పాల్గొన్నారు.

## వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో 14 వ రోజు స్వచ్ఛత హి సేవా



బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఈనెల సెప్టెంబర్ 17 వ తారీకు నుండి వచ్చే నెల అక్టోబర్ ఒకటవ తేదీ వరకు 15 రోజులు స్వచ్ఛత హే సేవ 2024 లో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపడు తున్నారు 14వ రోజైన కళాశాల బాలికల వసతి గృహ ప్రాంగ ణంలో ఒకసారి ఉపయోగించే ప్లాస్టిక్ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను ఏరివేత, పిచ్చి మొక్కలు తీసే కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమాన్ని బాలికల వసతి గృహం వార్డెన్ డాక్టర్ కె కృపావతి ప్రారంభించగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ కే లావణ్య, డాక్టర్ డి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డెన్ డాక్టర్ కే కృపావతి మాట్లాడుతూ ప్లాస్టిక్ భూమిలో కలిసిపోవడానికి దాదాపు 1000 సంవత్స రాలు పడుతుందని విద్యార్థులు అందరూ కూడా వీలైనంత వరకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ కి బదులు కాటన్ బ్యాగులు వాడాలని తద్వారా భూమి కాలు ష్యాన్ని అరికట్టవచ్చు అన్నా రు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ ఇంజనీరింగ్ మొదటి ద్వితీయ తృతీయ సంవత్సర విద్యార్థినులు కళాశాల బాలిక'ల అదనపు వార్డెన్ కారుణ్య బాలికల వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఇసుకను అమ్ముతున్నారు యంపిజె నాయకులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఎన్నికల ముందు టిడిపి కూటమి ఉచిత ఇసుక ఇస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో మార్కాపురంలో కొందరు వ్యక్తులు సిండికేట్ అయి అధిక ధరలకు అమ్ముతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని నేడు గ్రీవెన్స్‌లో సబ్ కలెక్టర్ దృష్టికి యంపీజే మార్కాపురం శాఖ తీసుకెళ్లారు. సబ్ కలెక్టర్ మైనింగ్ అధికారిని పిలిపించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అంతకు ముందు సబ్ కలెక్టర్ ఆఫీసులో యంపీజే సభ్యులు ఇసుక అధిక ధరలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్డీయే కూటమి ప్రజలకు ఉచిత ఇసుకపై ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, వాగ్దానం ఇచ్చి 100 రోజులు దాటిన ఇసుక రాక కొంతకాలం, ప్రస్తుతం వచ్చిన ప్రభుత్వం ధరలు తగ్గించడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పుకోవచ్చు. ఈ కార్యక్రమం పట్టణ అద్యక్షుడు షేక్ నాగూర్ మీరావలి ఆధ్వర్యంలో యంపీజే ఫౌండర్ సభ్యులు షేక్ రసూల్, జిల్లా అద్యక్షులు షేక్ ఖాశిం, కార్యవర్గ సభ్యులు సయ్యద్ వలి, షేక్ అబ్బాస్, షేక్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత చూపకూడదు



మార్టూరు, మేజర్‌న్యూస్: హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత చూపకూడదు అని ఎయిడ్స్ నిర్మూలన నియంత్రణ సంస్థ, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు సోమవారం మండల పరిధిలోనే వలపర్ల వాట్ రిచ్ వర్కర్ కే.దుర్గా ఆధ్వర్యంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన, నియంత్రణ మద్యం మార్గద్రవ్యాల నిర్మూలన, నియంత్రణ, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన సూచనలు సలహాలు కొరకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ 1097కీ వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వలపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన కొరకు యువత కృషి చేయాలని ప్రతి విద్యార్థిని సమాజ సేవలో తమ వంతు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ టి.రవి దేవరాజు, ఎస్‌డి హేమంత్ సుధష్ణ, బేవి కోటేశ్వరావు, పిఈలు రూతు, సల్మా, ప్రమీల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మురుగు కూపంలో కిషోర్ కాలనీ వాసులు



మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరులోని కిషోర్ కాలనీ వాసులు సైడ్ కాలువలు లేక తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. దీంతో పాటు బుడబుక్కల సంఘం వారు నివసించే ప్రాంతంలో సిమెంట్ రోడ్లు కరెంటు స్తంభాలు మురుగు కాలువలు ముళ్ళ చెట్లు వాటర్ పైప్ లైన్ లేక ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో రాత్రి సమయంలో విష జంతువుల భయం కనీసం వీధిలైట్లు కూడా లేకపోవడం వలన రాత్రిపూట పెద్దవారు చిన్న పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్య సమస్యలు వర్షాల టైంలో ఇలలోకి నీళ్లు వస్తున్నాయి. పారిశుద్ధ్య సమస్యలు అధికంగా ఉన్న అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అధికారులు ఇంతవరకు వచ్చి పరామర్శించిలేదు మా సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో దార్ల తిరుపతమ్మ, శీను వెంకటేష్, చిన్న కోటేశ్వరావు, దార్ల జ్యోతి, దారుల బుజ్జి, తిరుపాలు, గోనుగుంట్ల వెంకట సుబ్బారావు, బాపట్ల జిల్లా పార్లమెంటు నియోజకవర్గం అధ్య క్షులు నలమాల తిరుపతిరావు, జ్యోతి తదితరులు విజ్ఞప్తి చేశారు.

## నేడు పెన్షన్ పంపిణీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు నేడు జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ప్రతి నాయకుడు సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొనాలని తెలియచేశారు. గ్రామ అధ్యక్షులు క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు రాష్ట్ర, జిల్లా పార్టీ పదవుల్లో ఉన్న నాయకులు అందరూ ఆయా సచివాలయం పరిధిలో ఇంటింటికీ వెళ్ళి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ముళ్లకంపును తొలగింపు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రమాదాలు నివారణలో భాగంగా మార్కాపురం పట్టణంలోని చెరువు కట్టపై వాహనదారులకు ఇబ్బందిగా ఉన్న చెట్లను మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బా రావు, పట్టణ పోలీసులు జెసిపి ద్వారా తొలగించారు. అలాగే చెరువుకట్టపై ప్రయాణిస్తున్న మోటర్ సైకిల్ వాహన దారులకు హెల్మెట్ లేనివారికి హెల్మెట్ వల్ల ఉపయోగాలు తెలియజేశారు. అత్యధికంగా ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్తున్న ఆటో వాళ్ళపై చలనాలు కొట్టిస్తూ ప్రజలకు పట్టణ ఎస్సై సైదా బాబు, సిబ్బంది అవగాహన కల్పించారు.

## ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనే గ్రామంలో రైతులు రైతు సేవ కేంద్రాలలో ప్రస్తుతం 90 ఏంటీ డిఏపి, 100 ఏంటీ యూరియా ఎరువులు అందు బాటులో ఉన్నాయని ఏవో కిరణ్ కుమార్ తెలిపారు. యూరియా ధర రూ.266.50లు, డిఎపి రూ.1350లు ఎరువులు కావాల్సిన రైతులు తమ గ్రా మా రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలన్నారు. అలాగే ద్రోణాదుల చిమ్మిరిబండ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహి స్తున్నామని, గ్రామా రైతులు పాల్గొనాలని కోరారు.

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వాసవి క్లబ్ గుంటూరు రాయల్ మరి యువెల్లటూరు వాసవి క్లబ్ సంయుక్తంగా స్థానిక ఉన్నత పాఠశాల లో లంక గ్రామాల బాల,బాలికలకు సివిల్ దుస్తులు అందించారు. ఈ కార్యక్రమములో పాఠశాల హెచ్ ఎం అరుణకుమారి ఐపిసి నంబూరు నాగభూషణం,బొలిశెట్టి శ్రీనివాస రావు,నాగళ్ళ ఆంజనేయులు,అన్నవరపు వెంకటేశ్వరరావు,కేఎస్ రామకృష్ణ తదితర ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

## చంద్రమౌళీశ్వరస్వామిని దర్శించుకున్న దామచర్ల సత్య



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు నాయుడుపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ చంద్ర మౌళ్వే స్వర స్వామిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి దామచర్ల సత్యకు హారతిలిచ్చి తీర్థ ప్రసాదములు అంద జేశారు. తొలుతా దామచర్ల సత్య తూర్పునాయుడు పాలెంలోని తన పెదనాన్న దామచర్ల వెంకట కృష్ణారావు, పెద్దమ్మ రత్తమ్మలను కలుసుకొని వారి ఆశీర్వాద ములను తీసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దమ్మ, పెదనాన్న ఇరువురు దామచర్ల సత్యకు అభినందనలు తెలియజేసి తమ ఆశీస్సులను అందజేశారు.

## 4,5,6 తేదిలలో ఉపాధ్యాయులు శిక్షణ

దర్శి, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయులకు స్టెప్ ఆధ్వర్యం లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు స్టెప్ సమన్వయ కర్తలు వెంకటేశ్వర రెడ్డి, సురేష్ తెలిపారు. విద్యార్థులు ఉన్న మానసిక ప్రవర్తన, లోపలను సరిచేసి వారిలో ఆత్మ విశ్వా సం నింపి వారిని మంచి పౌరులాగా తీర్చిదిద్దేడానికి ప్రతి ఉపాధ్యాయుడు వ్యక్తిత్వ మార్గదర్శ నిపుణులు కావాలని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలో ఈ కార్యాక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాల్గొనే ఉపా ధ్యాయులకు ఉచిత వసతి, భోజనం, మెటీరియల్ తో పాటు సర్టిఫికెట్ అందచేయ బడుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 9347344924ను సంప్రదించాలని కోరారు.

## కృష్ణ సేవలు మరువలేనివి: ఎంఈఓ



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని శేషం వారి పాలెం యు.పిపిఎస్ పాఠశాల హెచ్‌ఎం మాదాసు వెంకట కృష్ణ సేవలు మరువలేనివాని ఎం.ఈ.ఓ రఘురామయ్య అన్నారు. హెచ్‌ఎం వెంకట కృష్ణ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా రఘు రామయ్య మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థుల కు అందచేసి వారి తల్లిదండ్రులు మన్నలను పొందటం తో పాటు, పాఠశాలకు మంచి పేరు తెచ్చాడాని అన్నారు. కృష్ణ దంపతులను గ్రామస్తులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ 2 రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సీఐగా శ్రీనివాసరావు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐగా కె.శ్రీనివాస రావు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సుందర్ రామయ్య డిస్టలరీకి బదిలీ అయ్యారు. మార్కాపురంలో పనిచేస్తున్న శ్రీనివాసరావు దర్శికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామాలలో బెల్ట్ షాప్‌లు, పొరుగు రాష్ట్రాల నుండి మద్యం తెచ్చి అమ్మిన అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిఐని సిబ్బంది కలసి అభినందించారు.

## ఆర్డీవో జాన్‌ఇర్విన్‌ను కలసిన పాపాబత్తిని నాగయ్య దంపతులు



హనుమంతునిపాడు, మేజ ర్‌న్యూస్: మండల పరిధి లోని నారాయపల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ పాపా బత్తిని నాగయ్య దంపతులు దంపతులు బదిలీపై వెళు తున్న కనిగిరి ఆర్డీఓ జాన్ ఇర్విన్‌ని కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం నాగయ్య మాట్లాడుతూ కనిగిరి ఆర్డీవోగా మంచి సేవలందించి మంచి పేరు తెచ్చుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# బ్యాంకు అభివృద్ధికి సహకరించాలి: వివోఏలకు ఏపిఎం జయరాజ్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: స్వయం సహాయక సభ్యు లు బ్యాంకులో తీసుకున్న రుణాలను సకా లంలో చెల్లిస్తే బ్యాంకు అభివృద్ధికి తోడ్పడుతుందని జరుగు మల్లి వెలుగు ఏపిఎం డి.జయరాజ్ పేర్కొ న్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మండల పరిధిలోని వివోఓలతో సమీక్ష సమావేశం నిర్వహించా రు. తొలుత నెలవారి నివేదికను పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆయన ఈ మండలంకు ఏపిఎంగా ఇక్క డికి రావడం జరిగిందన్నారు. వివోఏలు మీ పరిధిలో ఉన్న సభ్యులకు పెండింగ్లో ఉన్న రుణాలను చెల్లించే విధంగా కృషి పట్టుదలతో విధులు చేపట్టాలన్నారు. సమస్య ఇబ్బందులచోట తమకు ఫోన్ ద్వారా సమా చారం అందిస్తే తానే వచ్చి ఆ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. తాను కూడా మీతో పాటు పనిచేస్తూ బ్యాంకు అభివృద్ధికి సహకరిద్దాం అన్నారు. అయితే ఈ మండలంలో ఎన్ని గ్రూపులు ఉన్నాయి ఎంత మంది వివోఏలు ఉన్నాయో అడిగి తెలుసు కున్నారు. అయితే శ్రీనిధి రుణాలు ఎంతమందికి మం డలంలో తీసుకున్నారు. వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సమావేశంలో వెలుగు సీసీలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు చందలూరు విద్యార్థులు ఎంపిక



దర్శి, మేజర్‌న్యూస్: చందలూరుహై స్కూల్ కు చెందిన ఇరువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీ లకు ఎంపిక అయ్యారు. ఆ పాఠశాలకు చెందిన బ్రేటిలి, దయ సాగర్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు యంపికాయ్యారు. ఇరువురు క్రీడాకారులను హెచ్.ఎం.జి.గురు ప్రసాద్, వ్యాయమ ఉపాధ్యాయుడు ఎస్.అంజిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

**స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ ఎన్నికలు**

చందలూరు పాఠశాల మేనేజ్ మెంట్ కమిటీ ఎన్నికలు సోమవారం నిర్వహించారు. ఈ ఎన్నికలు ఏకగ్రీవం గా జరిగాయి.ఈ ఎన్నికల లో తరగతి కి ముగ్గురు చొప్పున 15 మంది సభ్యులుగా ఎన్నుకున్నారు. చైర్మన్ గా పోతం శెట్టి బాల నరసింహం, వైస్ చైర్మన్‌గా సానేం వెంకట రమణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని ఉపాధ్యా యులు, తల్లి దండ్రులు అభినందించారు.

## అన్నా రాంబాబుకి అమ్మవారిశాల శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వానం



మార్కాపురం, మేజర్‌న్యూస్: దసరా శరన్నవరాత్రి ఉత్సవా లను పురస్కరించుకొని గిద్దలూరు అమ్మవారిశాల కమిటీ ప్రతినిధులు సోమవారం గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైస్సార్సీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబుని ఉత్సవాలకు ఆహ్వానిస్తూ ఉత్సవ ఆహ్వాన పత్రికను అందించారు. అనంతరం అన్నా రాంబాబును దుశ్శాలు వాలతో ఘనంగా కమిటీ సభ్యులు సత్కరించారు.

## మద్యపానాన్ని నియంత్రించాలి...నేరాలను అరికట్టాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం అక్టోబర్ 1 నుండి అమ లులోకి తెచ్చే నూతన మద్యం పాలసీ మద్యపానాన్ని నియ ంత్రించే విధంగా, నేరాలను అరికట్టే విధంగా ఉండాలని మహిళా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. స్థానిక ఎల్బీజీ భవన్‌లో సోమవారం జరిగిన చర్చావేదికకు ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా జరిగిన చర్చలు వివిధ మహిళా, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్యం విధానాల మీద అనేక అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రమాదేవి మాట్లాడుతూ లైసెన్సింగ్ విధానం లో ప్రైవేటు వ్యక్తులకు షాపులను ఇవ్వనున్నట్లు , లైసెన్స్ ఫీజుల ద్వార 2000 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం రానున్నట్లు ప్రభుత్వ ప్రకటనలను బట్టి తెలియచేస్తున్నదని అన్నారు. మహిళా సమైక్య మాజీ రాష్ట్ర కార్యదర్శి , అడ్వకేట్ కే. అరుణ మాట్లాడుతూ. ఈ కార్యక్రమంలో మహిళా సం ఘాల ఐక్యవేదిక నాయకులు వి.మంజుల సిహెచ్ .పద్మ ,ఎస్ కే .నాగూర్, బి.రాజలక్ష్మి, జి .ఆదిలక్ష్మి, కె.అనంతలక్ష్మి, బి .పెద్ద గోవిందమ్మ,ఎస్.కె అమ్మాజీ, మల్లీశ్వరి, వి. సుజాత, మహిళాభ్యుదయ సమితి నాయకురాలు కే. శాంతి లత, జెవివి జిల్లా కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, కెవిపిఎస్ జిల్లా నాయకులు ఏ. రాఘవులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ నారాయణరావును కలిసిన మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం మున్సిపల్ నూతన కమిషనర్ డివిఎస్ నారాయణ రావును వైస్ చైర్మన్ షేక్ ఇస్మా యిల్ ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బుస్సెట్టి నాగేశ్వరరావు, అమీరుల్లా ఖాన్, రంగయ్య, బాబీ పాల్గొన్నారు.

## డా శేషాద్రి శేఖర్ పదవి విరమణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: న్యూరో సర్జరీలో తదనైన ముద్ర వేసి వేలాది మందికి ప్రాణం పోసిన ఘనత ప్రో డా. శేషాద్రి శేఖర్‌కు దక్కుతుందనిని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. ఏడుకొండల రావు అన్నారు. న్యూరో విభా గం అధిపతి డా శేషాద్రి శేఖర్ పదవి విరమణ సందర్భంగా అయన్ని ఘనంగా కళాశాలలో ఏర్పాటు చేసిన ఓ కార్రృమంలో ఘనం గా సన్మానిం చారు. ఈ సందర్భగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఒంగోలులో విద్య అభ్యసిం చి ఇక్కడే పదవి విరమణ చెయ్యడం మంచి పరిమాణం అన్నారు. జీజీహె చ్ డెప్యూటీ సూపరిండెంట్ డా. నామినేని కిరణ్ మాట్లాడుతూ శేషాద్రి శేఖ ర్‌కి నిబద్ధత సేవలు ప్రజలకి అవసరం అని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా సుధాకర్, న్యూరో విభాగం వైద్యులు డా గోపి క్రిష్ణ, డా వలి, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డా తిరుమలరావు, అధిపతులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణి లో పాల్గొననున్న గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: నియో జకవర్గంలో పెన్షన్ లు పంపిణి కార్యక్రమంలో మంగళవారం దర్శి నియోజ కవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొంటారు. ముండ్లమూ రు మండలంలోని ఊల్లగళ్ళు గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం.లో ఆమె పాల్గొంటారు. దర్శి లోని 16వ వార్డ్ లో పింఛన్ల పంపిణీ కార్యక్రమం పాల్గొంటారు. దర్శి మండలంలోని చేరుకుం పా లెం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో గొట్టిపాటి లక్ష్మి పాల్గొ న్నారు. లంకోజనా పల్లి రోడ్ లోని గొట్టిపాటి లక్ష్మీ నివా సం వద్ద దర్శి నగర పంచాయతీ పరిధి లోని శివరాజనగర్ నకు చెం దిన పులి వెంకట్ రెడ్డి అనే రైతు గతం లో అప్పు ల బాధతో చనిపోగా 7,00,000 లక్షల రూపా యల చెక్కును గొట్టిపాటి లక్ష్మీ చేతుల మీ దుగా వారి కుటుంబ సభ్యులకు అందచేస్తారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొ నాలని కోరారు.

## చెత్త సంపద కేంద్రం పరిశీలన



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలో ని బొట్లగూడూరు గ్రామంలో ఉన్న చెత్త సంపద కేంద్రాన్ని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బొట్ల గూడూరు సర్పంచి ఎర్రగొల్ల బాల, పం చాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, కోటపా టి రాజా, కోటపాటి రామ్మోహన్, గుర్రా ల నాగేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెం ట్ పార్థు, సర్వేయర్ సాయి పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్‌కు ఆకుపాటి శుభాకాంక్షలు



పామూరు, మేజర్‌న్యూస్: సబ్ రిజిస్టర్ వాసుదేవ రెడ్డిని టిడిపి యువ నాయ కులు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ కలిశారు. సబ్ రిజిస్టర్‌గా నూతనంగా బాధ్యతల స్వీకరించిన శుభ సందర్భంగా సోమ వారం కనిగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మాని ంచి అభినందనలు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు గ్రామానికి చెందిన సూర్యనారాయణ 50 విద్యుత్ షాక్ గురై మృతి చెందిన సం ఘటన సోమవారం చోటుచేసు కుంది. సర్వీకర్రల లోడుతూ మన్నేటికోట నుండి 16వ నెంబర్ జాతీయ రహదారి వైపు వెళ్తుండగా మార్గమధ్యంలో 11 కెవి ఎలక్ట్రికల్ వైరు సర్వీకర్రలకు టచ్ అవడానికి గమనించిన లారీ డ్రైవర్ వాహనాన్ని నిలిపివేశాడు. ఆ సమయం లో లారీలో ఉన్న సూర్యనారాయణ వాహనాన్ని దిగుచుండగా కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానిక ఎస్ఐ కె.అంకమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.